విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 16 ఏప్రిల్ 2025 8 పేజీలు

తడిసిన ధాన్యాన్ని కొంటాం : ఎంపీ

విశాలాంధ్ర-విజయవాడ : ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా జిల్లాలో పలు చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బ తిన్న విషయం, -మిగతా 2 లో ...

దశల వారీ పోరాటాలు

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు ఉపసంహరించే వరకు దశల వారీ పోరాటాలకు సమాయత్తం కావాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. కేవలం కొద్ది మంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం వక్ఫ్ చట్టానికి సవరణ చేసిందని, ఇది ఇక్కడితో ఆగదని, భవిష్యత్తులో క్రైస్తవులు, హిందువుల ఆస్తులపై సైతం కుట్ర జరిగే ప్రమాదం ఉందని సమావేశం అభిప్రాయపడింది. రాజ్యాంగ విరుద్ధంగా చేసిన ఈ బిల్లును తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని సమావేశం నిర్ణయించింది. అందుకు ముస్లిం సమాజంతో పాటు క్రైస్తవులు, హిందువులు, ప్రతిపక్ష, వామపక్ష పార్టీలు ఒకరికి ఒకరు అండగా చేయి చేయి కలిపి ఐక్యంగా ముందుకు సాగాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. ఎన్డీఏ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలు, మైనారిటీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లోనీ వీఎస్‌కే హాలులో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముస్లిం ఐక్య వేదిక నాయకులు జియావుర్ రెహమాన్, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిళ్లా సునీల్, ముస్లిం లీగ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బషీర్ అహ్మద్, ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి అమృతలూరు వెంకటేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు టి.నాగేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, ఇప్టా జాతీయ కార్యదర్శి గని, ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి చిష్తి, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ వక్ఫ్ చట్టానికి సవరణ చేసిందని మండిపడ్డారు. ముస్లిం సమాజానికి పూర్తిగా వ్యతిరేకంగా ఈ సవరణ చేయబడిందని, ఆ సమాజానికి నష్టం కలిగించే అనేక అంశాలు ఈ చట్టంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజాప్రయోజనాల కంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల -మిగతా 2 లో ...

ఇసుక కొరతలేకుండా చర్యలు

ఆలసత్వం వహించే ఏజెన్సీను బ్లాక్ లిస్టులో పెట్టాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని ఇసుక స్టాక్ యార్డుల్లో 10లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు సిద్ధంచేసి ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక సరఫరా నిల్వలపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మంగళవారం జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ప్రజలకు అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతి రాజధాని పనులు వేగవంతం కావటంతో చుట్టుప్రక్కల గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజలు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రానున్న వర్షా కాలంలో ఇసుక కొరత లేకుండా స్టాక్ పాయింట్లలో 10లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక సిద్దంగా ఉంచాలన్నారు. జిల్లాలోని -మిగతా 2 లో ...

స్థానిక సమస్యల పరిష్కారానికి

చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని వార్డు సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, వారి స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక -మిగతా 2 లో ...

కంపుకొడుతోంది!

-నివాసాల మధ్య డంపింగ్

-చెత్త లారీలను అడ్డుకున్న స్థానికులు

-మున్సిపల్ అధికారుల తీరుపై మండిపాటు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతుంటే ఆటోనగర్‌లో మాత్రం ఆ దిశగా అడుగులు పడటంలేదు. ఆసియాలో అతిపెద్ద ఆటోనగర్‌గా పేరుగాంచిన ఈ ప్రాంతంలో పారిశుద్ధ్యం లోపం కొట్టచ్చినట్లు కనిపిస్తోంది. వివిధ ప్రాంతంలో సేకరించిన చెత్తను డింపింగ్ చేయడానికి శాశ్వత స్థలం లేకపోవడంతో ఖాళీగా ఉండే ప్రైవేట్ స్థలాల్లో డంపింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో స్థానికంగా ఉండే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురువుతున్న మున్సిపల్, ఐలా అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముక్కుపిండి పన్నులు వసూలు చేయించునే అధికారులు పారిశుద్ధ్యంపై ఎందుకు దృష్టి పెట్టడంలేదని ప్రశ్నిస్తున్నారు. ఆటోనగర్ మౌలికసదుపాయాలు కల్పన కోసం ఖర్చు -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దశల వారీ పోరాటాలు

ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తుందని, అందుకు మణిపూర్ ఘటనలు, ఖగర్ ఆపరేషన్, వక్ఫ్ బోర్డు చట్ట సవరణ ఉదాహరణలుగా నిలుస్తాయన్నారు. మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం సాగించిన పోరాటాలకు తలొగ్గిన మోదీ క్షమాపణలు చెప్పి నల్లచట్టాలను వెనక్కి తీసుకున్నారని, అదే పోరాట స్ఫూర్తితో వక్ఫ్ బోర్డు చట్ట సవరణను ఉపసంహరించే వరకు పోరాటం కొనసాగించాలని సూచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దీనిలో భాగంగా వక్ఫ్ చట్ట సవరణ వలన జరిగే నష్టాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి వారిని చైతన్యవంతులను చేయాలని వక్తలు సూచించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగ నాయకులు జబివుల్లా, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, ప్రముఖ సీనియర్ న్యాయవాది వైకే, సీపీఐ ఎంఎల్ నాయకులు సాదు మాల్యాద్రి, ముఠా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన్న ఆంజనేయులు, జాతీయ బహుజన బీసీ ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, ముస్లిం ఐక్యవేదిక నాయకులు షేక్ బాజీ, ఎన్ఎస్‌యూఐ నగర అధ్యక్షులు జి.తిరుమలప్ప, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీవీ జగన్నాథం, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు ఎన్.దేవానాయక్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు బన్నీ, బీఎస్పీ నాయకులు వాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు గుర్రంకొండ సత్యానందం, సీపీఐ నగర సమితి సభ్యులు ఇరిగినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొంటాం : ఎంపీ

మరికొన్ని చోట్ల కల్లాలు, మిల్లులు వద్ద ఉన్న ధాన్యం తడిసిన విషయం తెలుసుకున్న ఎంపి తక్షణం తడిసిన ధాన్యం కొనుగోలు అంశంపై కలెక్టర్ లక్ష్మీశ తో ఫోన్ లో మంగళవారం మాట్లాడారు.రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రైతు సేవ కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యంతో పాటు తేమ శాతం ఎక్కువ ధాన్యాన్ని,నూకలకు మినహాయింపు ఇచ్చి కొనుగోలు చేయాలని సూచించారు.. ఈ ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వపు సూచించిన మద్దతు ధర ప్రకారమే సాధారణ రకం ధాన్యం క్వింటాకి రూ.2,300లు, గ్రేడ్ ఎ రకం ధాన్యం క్వింటాకి రూ.2,320లు చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఆరుకాలం శ్రమించి ధాన్యం పండించే రైతులు నష్టపోకూడదన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు అధైర్య పడకుండా ధైర్యంగా వుండాలన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల నుంచి తడిసిన ధాన్యం కొనుగోలు చేసి ఆదుకుంటుమన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బ్రాడీపేట, కోబాల్ట్ పేట, లక్ష్మీపురం, ఎన్టీఆర్ స్టేడియం, ఏటి అగ్రహారం, చుట్టగుంట జంక్షన్ తదితర ప్రాంతాల్లో మంగళవారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్‌తో మాట్లాడగా, వారు స్థానికంగా పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, వీధి కుక్కల సమస్యలపై తమ దృష్టికి తెచ్చారని, నగరంలోని 206 వార్డు సచివాలయాల కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి, స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం స్టేడియంలో వాకింగ్ ట్రాక్ మరమత్తుల ఫైల్‌ని అక్కడే ఓకే చేసి, త్వరగా పనులు ప్రారంభించాలని డీఈఈని ఆదేశించారు. త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఫ్రిజ్ మరమత్తుకు గురవ్వడం గమనించి, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బ్రాడీపేట వైపు పీకలవాగులో తీసిన సిల్ట్ తొలగించకపోవడం, స్థానికులు కూడా అక్కడే వ్యర్థాలు వేయడం గమనించి తక్షణం తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో డీఈఈలు రమేష్ బాబు, మధుసూదన్, ఏసీపీ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

తాడంకి పాఠశాల లో ఇంటర్నషిప్ శిక్షణ

విశాలాంధ్ర –పమిడిముక్కల: తాడంకి పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పది రోజులు ఇంటర్నషిప్ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిసిడిఓ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ సమగ్రశిక్ష ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులు శిక్షణ కు అగ్రికల్చర్ పదవ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు.విద్యార్థులు మెరుగైన భవిష్యత్తు కి వృత్తి విద్యా కోర్సులు ఉపయోగపడతాయని అన్నారు.వోకేషనల్ జిల్లా కో –ఆర్డినేటర్ సాయిరాం, ప్రధానోపాధ్యాయులు వైఎస్ఎన్ ప్రసాద్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వోకేషనల్ ట్రైనర్ కె.ఈశ్వరిహిత పాల్గొన్నారు.

వర్గీకరణ చేయాల్సింది ఉద్యోగాల్లో కాదు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజ్యాంగాన్ని రచించి, భారతదేశానికి ఇచ్చిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ కొనియాడారు. మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు 10, 20 అడుగులో ఉన్న అంబేద్కర్, 125 అడుగుల ఎత్తుకు ఎదిగారన్నారు.40 సం.ల క్రితం అంబేద్కర్ వేరు, నేడు వేరు. దీనికి మొట్టమొదటి కారణం కాన్సీరాం, రెండో కారణం అంబేద్కర్ తెలివి తేటలు, ఆయన నీతి, నిజాయితీ అన్నారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ బాగా రాయించలేదు, నలిపేశారని చేసిన వ్యాఖ్యలు నిజం కాదు అన్నారు.అమెరికా, రష్యా, బ్రిటన్, చైనాలో కూడా ఇటువంటి రాజ్యాంగం లేదు అన్నారు. 500 కోట్ల రూపాయిలు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో పట్టుబడ్డది దానికి కారణం ఎవరు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం వైఫల్యం ఉందన్నారు. అంత డబ్బు ఆ జడ్జి ఇంట్లోకి ఎలా వెళ్ళింది ఎవరిచ్చారు,ఎప్పుడు ఇచ్చారు ఎంత ఇచ్చారు అనే దానిపై 48 గంటల్లో ప్రధాని,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ ప్రజలకు ఆల్ ఇండియా రేడియో ద్వారా జవాబు చెప్పాలి. లేదంటే రాజీనామా పెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. ఒక రిటైర్డ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఢిల్లీలో సుప్రీంకోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులు చెప్పుకుంటున్నారన్నారు. అందరూ అనుకున్నట్లు ఆ న్యాయమూర్తి ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరగలేదు. పని మనిషికి కడుపు మండి, నిప్పు పెట్టడం వల్ల, 500 కోట్ల రూపాయలు వెలుగులోకి వచ్చిందన్నారు.మాల– మాదిగ వర్గీకరణపై మాట్లాడుతూ వర్గీకరణ చేయాల్సింది ఉద్యోగాల్లో కాదు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో చేయాలి అని డిమాండ్ చేశారు.మాల, మాదిగలకు చీమకుర్తి గ్రానైట్ గనుల్లో వర్గీకరణ కావాలి. టీటీడీలో 500 షాపులు ఇచ్చారు. అందులో ఒక్కరైనా ఎస్సీ ఉన్నారా అని ప్రశ్నించారు. గ్రానైట్ గనులు, ఇసుక, మైన్స్, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ కావాలి.జాతీయ బ్యాంకుల రుణాల్లో వర్గీకరణ జరగాలి అన్నారు.కర్ణాటక ప్రభుత్వం కాంట్రాక్ట్ పనుల్లో 24% ఎస్సీ, ఎస్టీలకు, 15% ఓబీసీలకు ఇస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు

కంపుకొడుతోంది!

చేయాల్సిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కీలకంగా వ్యవహరించే అధికారి నిర్లక్ష్య దోరణితో పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని, తన ఆధిపత్యం చెలాయించడానికి గత కొన్ని సంవత్సరాలుగా పాలక వర్గం ఎన్నికలు జరగడకుండా అడ్డుపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆటోనగర్ అభివృద్ధి కోసం పాలకమండలి ఎన్నికలను వెంటనే జరిపించాలని పలువురు కోరుతున్నారు.

–నివాసాల మధ్య చెత్త డంపింగ్..

కొత్త ఆటోనగర్‌లోని ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన ఖాళీ స్థలాలను మున్సిపల్, ఐలా అధికారులు డంపింగ్ యార్డుగా మార్చేశారు. పాత ఆటోనగర్, కొత్త ఆటోనగర్‌లో సేకరించిన చెత్తను తీసుకెళ్లి నివాసాలు మధ్య ఉన్న ఈ ఖాళీ స్థలాల్లో, వ్యవసాయ భూముల్లో గత కొంత కాలంగా చెత్తను, వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు.దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పెద్దఎత్తున దుర్గంధం వెదజల్లతంతో భరించలేకపోతున్నామని, దీంతో అంటువ్యాధులు ప్రభలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన పట్టించుకున్న పాపనపోలేదని వాపోతున్నారు. చెత్తను డంప్ చేయవద్దని అనేకమార్లు విన్నవించుకున్న తమ గోడును వినడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల డంపింగ్ చేయడానికి చెత్తతో వచ్చిన నాలుగు లారీలను స్థానికులు అడ్డుకున్నారు. పలు ప్రాంతాల్లో సేకరించిన చెత్తను ఇళ్ల మధ్య ఎలా డంపింగ్ చేస్తారని, చెత్త దుర్వాసను భరించలేకపోతున్నామని అధికారులు చర్యలు తీసుకునే వరకు లారీలను కదలనియ్యమని పట్టుపట్టారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదని ప్రభుత్వం స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర–అవనిగడ్డ: అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తలతో ప్రతి ఒక్కరూ వ్యవహరించి అగ్ని ప్రమాద తీవ్రతను తగ్గించుకోవాలని ఫైర్ స్టేషన్ అధికారి పిఎస్ వి వి ప్రసాద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో రెండవ రోజైన మంగళవారం బస్టాండ్ సెంటర్ మోర్ సెంటర్లలో అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించి అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. అగ్ని ప్రమాదాలు అనుకోకుండా జరిగే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తలతోమెలగాలన్నారు. అనుకోకుండా మనిషికి మంటలు అంటుకుంటే పరిగెత్తడం లాంటివి చేయకుండా గోని సంచి దుప్పటి వంటి వి అగ్ని ప్రమాదం జరిగిన మనిషికి కప్పాలి అన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్కు సమాచారం అందించి మంటలను ఆర్పేందుకు మన ప్రయత్నం మనం చేసే విధంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే విద్యుత్ మీటర్లను వెంటనే ఆఫ్ చేయాలని ఇంటిలో గ్యాస్ సిలిండర్లు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అగ్ని ప్రమాదంతో పాటు కరేషాకు తగిలిన ప్రాణాపాయం జరుగుతుందని తగినంత శక్తి సామర్థ్యాల తో వ్యక్తిగత ఆపద లేకుండా అగ్ని ఆర్పే అందుకు ప్రయత్నం చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా నివారణ చర్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ప్రయాణికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

తల్లులు పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర–ఉయ్యూరు : అంగన్వాడి కేంద్రాల లబ్ధిదారులు పోషణ ట్రాకర్ను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ కంకిపాడు సూపర్వైజర్ బేబీ సరోజినీ కోరారు. మండలంలోని కాటూరులో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లులకు అంగన్వాడి కేంద్రం నుంచి అందిస్తున్న సేవలు పై అవగాహన కార్యక్రమం జరిగింది. సందర్భంగా సూపర్వైజర్ బేబీ సరోజిని మాట్లాడుతూ అంగన్వాడి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను పోషణ ట్రాకర్ లో పొందుపరచడం జరిగిందన్నారు. అందుకుగాను తల్లులు తామంతటి తామే ఆయా సేవలను పోషణ ట్రాకర్ లో పొందుపరచుకోవా లన్నారు.

21న కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో అమరావతి కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 21న (సోమవారం) గాంధీనగర్లోని చాంబర్ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు గద్దం బాల వెంకట రవికుమార్, ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ శ్రీకాంత్ తెలిపారు.

CHANGE OF NAME

I Kunapareddi Mrudula (Old Name) D/o Kunapareddi Venkateswara Rao, Resident of D.No.20/102-1, Sreyas Heaven Apartment,Gandhi nagar, Krishna District, AP.I have changed my name(old) after marriage as **Naarisetti Mrudula (New name) w/o Naarisetti syam babu**, here after my name is known as **Naarisetti Mrudula (New name) w/o Naarisetti syam babu** for all purposes.

విద్యుత్ ఘాతాన్ని గురై యువకుడికి గాయాలు

విశాలాంధ్ర, ఉయ్యూరు : కేబుల్ వైరు లాగుతున్న యువకుడికి విద్యుత్ లైన్ తగలడంతో కరెంటు పోల్ నుంచి కిందపడి తీవ్ర గాయాలైన సంఘటన మంగళ వారం స్థానికంగా చోటుచేసుకుంది. స్థానిక కాటు రోడ్ లో అపార్ట్మెంట్కు కేబుల్ వైర్ లాగే ప్రయత్నంలో విద్యుత్ పోల్ ఎక్కిన యువకుడు పక్కనే ఉన్న లైన్ కు తాకడంతో విద్యుత్ షాక్ గురై కింద పడటంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి అపస్మార స్థితిలో ఉన్న అతన్ని 108 వాహనం ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అనంతరం మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు ప్రమాదాన్ని గురైన యువకుడు మండలం తవిశపూడి గ్రామానికి చెందిన శ్రీపతి సురేంద్రబాబు గా గుర్తించారు

మునేటిలో పడి విద్యార్థి మృతి

విశాలాంధ్ర నందిగామ:- నందిగామ మునేటి లో ఈత సరదా కోసం వచ్చిన విద్యార్థి మృతి చెందటంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు సేకరించిన సమాచారం మేరకు నందిగామ పట్టణం కుమ్మరి బజారుకు చెందిన శివారెడ్డి(10) తన మిత్రులతో కలిసి నందిగామ శివారులో గల పెద్ద బ్రిడ్జి వద్ద కు ఈత కోసం వెళ్ళి మునేటిలో దిగగా అందులో భారీ గుంటలు ఉండటం వలన కాలాడక శివారెడ్డి మృతిచెందగా మరో ముగ్గురు విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు మృతుడు శివారెడ్డి పల్లగిరి వద్ద ఉన్న మరియ నివాస్ స్కూల్ నందు ఆరో తరగతి చదువుతున్నట్లుగా సమాచారం పూర్తి వివరాలు తెలియవలసి ఉంది సంఘటన స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోసూరులో 10 ఎకరాల వరిగడ్డివామిదగ్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో ఉప్పాల వెంకటరామయ్య కుమారుడు వెంకటే శ్వరరావుకు చెందిన 10 ఎకరాల వరిగడ్డి వామి సోమవా రం అర్ధరాత్రిఅగ్ని ప్రమాదానికి లోనై 80 వేల రూపాయల ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న మొవ్వ ఫైర్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అత్యవసర సమయాల్లో పేదలకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కృషితో జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామానికి చెందిన పసుపులేటి అనురాధకి 74,000 వేల రూపాయల చెక్కు మంజూరైనది. ఈ సందర్భంగా మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు నందు ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులైన అనురాధకి జిల్లా అధ్యక్షులు ఉదయభాను చేతుల మీదుగా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు అనురాధ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుకి కృతజ్ఞతలు తెలిపారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు



విశాలాంధ్ర-పెదపారుపూడి : దూళ్లవానిగూడెం, కొర్నిపాడు గ్రామాల అంగనవాడి కేంద్రాలలో పౌష్టికాహార పక్షోత్సవాలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా గర్భవతులకు, చిన్నారులకు, బాలింతలకు, తీసుకోవలసిన పౌష్టికాహారం పై ఐసిడిఎస్ మండల సూపర్వైజర్లు జి. అరుణకుమారి, ఎం. శివ నాగమణి లు మహిళలకు వివరించారు.

న్యాయ వ్యవస్థలో పనిచేయటం అదృష్టం

కృష్ణా జిల్లా జడ్జి ఎస్. అరుణాసారిక

విశాలాంధ్ర, మచిలీపట్నం : ఎంతో పురాతనమైనా మచిలీపట్నం బార్ అసోసియేషన్తో అనుసంధానమైన కృష్ణా జిల్లా కోర్టులో జిల్లా మూడేళ్ళ పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్టు కృష్ణా జిల్లా జడ్జి ఎస్. అరుణాసారిక అన్నారు. మచిలీపట్నం అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బదిలీపై చిత్తూరు జిల్లా జడ్జిగా వెళ్తున్న కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక విశాఖపట్నం జిల్లా జడ్జిగా బదిలీ అయిన కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, కృష్ణా జిల్లా పదవ అదనపు జిల్లా జడ్జి సరికొండ చిన్న బాబుకు మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వీడ్కోలు సభ బార్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి అరుణ సారిక మాట్లాడుతూ మచిలీపట్నంలో ఎంతో అనుభవం కలిగిన కలిగిన న్యాయవాదులు ఉన్నారని ఎందరో న్యాయమూర్తులుగా ఎదిగారు అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు. తన సర్వీసులో మచిలీపట్నం లో చేసిన పదవీకాలం తీపి గుర్తుగా మిగిలిపోతుందని అన్నారు. తన పదవి కాలం లో కేసులు పరిష్కారానికి కృషి చేసిన సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చిన్నం శెట్టి రాజు మాట్లాడుతూ కృష్ణాజిల్లాతో తనకి ఎక్కువ అనుబంధం ఉందని తన 27 సంవత్సరాల సర్వీసులో 14 సంవత్సరాలు కృష్ణా జిల్లాలో వివిధ హోదాలలో న్యాయమూర్తిగా పనిచేసినట్లు తెలిపారు. న్యాయమూర్తులు న్యాయవాదులు సంయుక్తంగా పనిచేసి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడంలో ముందుండాలని అన్నారు. పదవ అదనపు జిల్లా జడ్జి సరికొండ చినబాబు మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులు మారుస్తున్న న్యాయ వ్యవస్థ ప్రక్రియ కి అనుగుణంగా తమ వృత్తిని కొనసాగించాలని, సత్వర కేసులు పరిష్కారం కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బూరగడ్డ అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో న్యాయమూర్తులు ముగ్గురిని మచిలీపట్నం బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాదులు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరసా మధుసూదన రావు, ఏ. సత్యనారాయణ, సిరివిశెట్టి నగధర్నాథ్, సింగలూరి శాంతి ప్రసాద్, మహమ్మద్ రఫీ, మాజీ ప్రభుత్వా న్యాయవాది అజ్మతునిసా, కొండపల్లి వేణు న్యాయమూర్తులు గురించి ప్రసంగించి వారి పదవీకాలంలో మచిలీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు కక్షి దారులు సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు. కేసులు విచారణలో న్యాయమూర్తులు తరగతి పరిష్కారం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. ఎస్. ఎస్. సాయిబాబు,లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ కార్యవర్గ సభ్యులు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది న్యాయవాదుల గుమస్తాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో పార్కింగ్ చేసిన కారులో 272 గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ

మరోసారి తేటతెల్లమైన కనకదుర్గమ్మ గుడి ఆవరణలో భద్రత డొల్లతనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్ : విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో భద్రత డొల్లతనం మరోసారి తేటతెల్లమైంది. ఘాట్ రోడ్డులో ఓం టర్నింగ్ వద్ద పార్కింగ్ చేసిన కారులో నుంచి 272 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్కు చెందిన దుర్గారావు కుటుంబం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బంధువుల పెళ్లిక హాజరయ్యేందుకు వెళుతూ, మార్గమధ్యలో విజయవాడలోని దుర్గమ్మ దర్శనం కోసం ఇంద్రకీలాద్రికి వెళ్లారు. ఘాట్ రోడ్డులో ఓం టర్నింగ్ వద్ద కారును పార్కింగ్ చేసిన దుర్గారావు కుటుంబం అమ్మవారి దర్శనానికి వెళ్లింది. అమ్మవారి దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన వారికి కారు డిక్కీలో ఉన్న 272 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. కారు మొత్తం వెతికినా కానరాకపోవడంతో, ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే బాధితులు వన్టౌన్ పోలీస్ స్టేషన్కు వెళ్లి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు హుటాహుటీన ఘాట్ రోడ్డుకు చేరుకుని దుర్గగుడి సీసీ కెమేరాలను పరిశీలించారు. అయితే అవి సరిగా పని చేయడంలేదని వారి దర్యాప్తులో తేలింది. సీసీ కెమేరాలు పని చేయడంలేదనే విషయం తెలియడంతోనే దొంగలు కొండపై తమ ప్రతాపం చూపుతున్నారని భక్తులు మండిపడుతున్నారు.

సమాజానికి ఉపయోగ పడే విధంగా విద్యార్థులు ఎదగాలి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి చేరి సమాజానికి ఉపయోగ పడే వ్యక్తులుగా ఎదగాలి అని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దిశ నిర్దేశం చేశారు. స్థానిక జె ఆర్ సి విద్యాసంస్థలలో ఇంటర్ ఫలితాలలో వివిధ గ్రూపుల లో స్టేట్ మరియు టౌన్ ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థుల కు యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొని ప్రసంగించారు. జె ఆర్ సి పూర్వ విద్యార్థిని ధృతి స్పెయిన్ లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎక్స్పో లో 2వ బహుమతి సాధించి 5000 యూరోల క్యాష్ ప్రైజ్ సాధించినది. ఈ సందర్భంగా ధృతిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు,జె ఆర్ సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పెనుగొండ వెంకట రాజీవ్, ప్రిన్సిపాల్ అబ్బులు, అమ్మాజీ కాలేజీ ప్రిన్సిపాల్ సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పామర్రు : పామర్రులో సామాజిక ఆరోగ్య కేంద్రం (30 పడకల ఆసుపత్రి)కు మంగళవారం ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాబార్డ్ నిధులు రూ.6 లక్షలతో 30 పడకలతోపాటు సర్వహంగులతో పావుట్ రూపుదిద్దుకుంటున్నకార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లిగణేష్, వైద్యాధికారులు నాయకులు పాల్గొన్నారు.

పన్నుబకాయిల చెల్లింపు గడువు 30 వరకు పొడిగింపు : కమిషనర్

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ మన్నెం గోపాలరావు పురపాలక సంఘ అధికారులు, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. పురపాలక సంఘ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై వార్డు అడ్మిన్ కార్యదర్శులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 2024-25 వ ఆర్థిక సంవత్సరంలో విధించిన పన్ను బకాయిల అధిక రుసుముపై 50% రాయితీనిస్తూ అలాగే 2025-26కి సంబంధించి పన్ను బకాయి లపై విధించిన అధిక రుసుం పై 5% శాతం పన్ను చెల్లింపుదారులకు రాయితీ లభిస్తుందని అన్నారు.

CHANGE OF NAME

I, Bandrapalli Jyoshna Devi (Old Name), D/o. Bandrapalli Suresh, residing at # 49-4-8B, Shiridi Sai Nagar, Gundadala, Vijayawada (Urban), NTR District -520004. I have changed my name to Bandrapalli Jyoshna (New Name). Hence forth I will be known as **BANDRAPALLI JYOSHNA**

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్. 679 / 2023

బిట్వీన్:

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ. - వాది

మరియు

శ్రీకాంత్ ఇంద్రకంటి, S/O. ఇంద్రకంటి వినోద్ రావు, R/o. డోర్ నెం.8-15-11/ఎ, వినుగుల వారి వీధి, గాంధీబొమ్మ సెంటర్, వించిపేట, విజయవాడ – 520001, ఆంధ్ర ప్రదేశ్. - ప్రతివాది

పై నెంబరు దావానందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.08-05-2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియచేయటమైనది.

వాయిదా తేది: 08.05.2025

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

కుసుకు రాజశేఖర్, వాది తరుపు అడ్వకేట్, గాంధీ నగర్, విజయవాడ-520003

సుబ్బరాజు సేవలు శ్లాఘనీయం

నగరాభివృద్ధికి విశేష కృషి చేసిన సుబ్బరాజు

నాలుగో వర్ధంతి కార్యక్రమంలో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కార్పొరేటర్‌గా, డెప్యూటీ మేయర్‌గా, ఫ్లోర్ లీడర్ గా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, సీపీఐ నగర కార్యదర్శిగా కాకర్లపూడి సుబ్బరాజు విజయవాడ నగర అభివృద్ధికి చేసిన కృషి శ్లాఘనీయమని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు కొనియాడారు. సీపీఐ నగర మాజీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు 4వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వన్‌టౌన్ లెనిన్‌భవన్‌లో నిర్వహించారు. సుబ్బ రాజు చిత్రపటానికి జి.కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కొండ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, ఇళ్ల పట్టాలు ఇప్పించడంలో సుబ్బరాజు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ముఖ్యంగా సింగ్ నగర్, పాయకాపురం, నూజివీడు రహదారి ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన లిసింగ్ నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణం ఎమ్మెల్యేగా సుబ్బరాజు, నాటి మేయర్ టి.వెంకటేశ్వరరావుల కృషి వల్లే సాధ్యమైందని చెప్పారు. నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను పెంచినా నగర ప్రజలపై భారం పడుతుందని, ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయబోమని కార్పొరేషన్ తిప్పి పంపడంలోనూ సుబ్బరాజు కీలక భూమిక పోషించారని తెలిపారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శిగా నగరంలో పార్టీ బలోపేతానికి ఆయన ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. నగర అభివృద్ధికి, కమ్యూనిస్టు పార్టీకి సుబ్బరాజు లేని లోటు తీరనిదని అన్నారు. సుబ్బరాజు సేవలను స్ఫూర్తిగా తీసుకుని పేదల సమస్యల పరిష్కారం కోసం, విజయవాడ నగర సమగ్ర అభివృద్ధి కోసం పని చేస్తామని జి.కోటేశ్వరరావు చెప్పారు. నగర సహాయ కార్యదర్శులు లినక్క వీరభద్ర రావు అధ్యక్షత వహించగా, లంక దుర్గారావు వందన సమర్పణలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డి వి రమణ బాబు, సంగుల పేరయ్య, సింగరాజు సాంబశివరావు, కంచర్ల నాగేశ్వరరావు, బుద్దే రాజా, కొడాలి ఆనందరావు, ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, డివి జన్ పార్టీ కార్యదర్శులు కరోతి వెంకటేశ్వరరావు, బోరా రామకృష్ణ, రాచకుల సాంబశివరావు, కె. కృష్ణ, తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు, వియ్యపు నాగేశ్వ రావు, బెవర శ్రీను, రాయన గురునాథం, శ్రీరామచంద్రమూర్తి, సిహెచ్ మారుతీ రావు, చీరల రామస్వామి, ఆంజనేయులు, ఏఐవైఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు, ఎస్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో పీ-4 సర్వే ఆధారంగా గుర్తించిన ప్రతి బంగారు కుటుంబానికీ ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు కృషిచేయడం జరుగుతోందని, ఇందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో జిల్లాస్థాయి అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, విజయవాడ డీఎల్‌డీవో నిర్మల, తిరువూరు డీఎల్‌డీవో శ్యామల పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ రామాలయం ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వమండలంకాజ గ్రామంలో మంగళవారం నాయిబ్రాహ్మణరామాలయం ప్రథమ వార్షికోత్సవం అత్యంత వైభవంగా ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘంఅధ్యక్షులుమల్లాపురంకనకారావు, ప్రధాన కార్యదర్శిఅన్నవరపు బ్రహ్మయ్య పూజాదికార్యక్రమంలో పాల్గొన్నారు వారితోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మవరపుభాన ప్రసాద్ వృత్తిదారుల కన్వీనర్ రాయవరపు గణపతి, కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ కోరుమిల్లిమురళి, ప్రధాన కార్యదర్శి నిడుమోలుఏసుబాబు , రాష్ట్ర కార్యదర్శి పావులూరి వెంకటేశ్వరరావు జిల్లానుంచి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికిగ్రామ ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి స్వాగతం పలికి ముచ్చటించారు.

ఇంటర్న్ షిప్ శిక్షణ తరగతులు పూర్తి

విశాలాంధ్ర మచిలీపట్నం : వృత్తి విద్య కోర్సులు నేర్చుకోవడం వలన విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు ఉంటుందని చిలకలపూడి పాండురంగ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం2024బి2025 సంవత్సరంలో ఐటీ/ఐ టి ఈ ఎస్, తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు బిల్డింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంటర్‌ప్రైజెస్ నందు శిక్షణ పొందారు. ట్రేడ్ అధ్యాపకులు వీ ఎన్ కె తేజ, జిల్లా సమన్వయకర్త భుజంగరావు జి సి డి ఓ సీతామహాలక్ష్మి పర్యవేక్షించిన వారిలో ఉన్నారు.

గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా మనోహర్

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్ మనోహర్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మనోహర్ బదిలీపై గుడివాడ మున్సిపల్ కమిషనర్‌గా వస్తున్నారు. ప్రస్తుత కమీషనర్ బి.శ్రీనివాసరావు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాల నివారణకు మంగళవారం జయరాం సినిమా థియేటర్, గాంధీనగర్, సాయిరాం సినిమా థియేటర్, సౌమ్య సినిమా థియేటర్, చిట్టి నగర్‌లో వీఎంసీ అగ్నిమాపక సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, ఎన్టీఆర్ కాంప్లెక్స్ వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లలో పార్కింగ్ ఫీజు లేదు

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ఉత్తర్వుల మేరకు షాపింగ్ మాల్స్‌లో షాపింగ్ చేసిన, సినిమా థియేటర్లలో సినిమా చూసిన పార్కింగ్ ఫీజు వసూలు చేయరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మొదటి అరగంట వరకు ఎవరి దగ్గర నుండి ఎలాంటి పార్కింగ్ ఫీజు వసూలు చేయరాదని, అరగంటకు మించి గంటలోపు పార్కింగ్ చేసిన వ్యక్తి, తాను మాల్లో షాపింగ్ చేసినట్టు రుజువును బిల్లు రూపంలో సమర్పిస్తే ఎలాంటి పార్కింగ్ ఫీజు చెల్లించనవసరం లేదని తెలిపారు. గంటకు పైబడి పార్కింగ్ చేసిన, షాపింగ్ చేసినా, సినిమా చూసినా, ఆ టికెట్/బిల్‌ను రుజువుగా చూపించినచో వారు పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని వినియోగదారులు గమనించాలని సూచించారు.

పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-వత్సవాయి : మండలం లోని దబ్బాకుపల్లి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల పోషణ పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పిల్లలు పాల్గొన్నారు

నిడుమోలు-2వలో 'పోషణపక్వాడా'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని నిడుమోలు సెక్టార్ పరిధిలో గలనిడుమోలు-2వఅంగన్వాడి కేంద్రంలో మంగళవారం 'పోషణపక్వాడ' కార్యక్రమాలు నిర్వహించారు. గర్భవతులకు వీ.హెచ్.ఎన్.డి గురించి వివరించారు. పిల్లల పెరుగుదల కొత్త రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు.

పోషకాహారలతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిద్దాం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- గర్భవతులు ,బాలింతలు పోషకపదార్థాలని సేవించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అన్నారు. మండల పరిధిలోని ములపర్రు గ్రామపంచాయితీలోని హరిజనవాడలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి అధ్వర్యంలో పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి ,గ్రామ సర్పంచ్ బొద్దు మంగమ్మ ,మండల వైస్ ఎంపిపి ఒడిమె చిన్నరిబాబు ,గ్రామ ఉప సర్పంచ్ సాంబశివరావు మహిళా పోలీస్ ఉమదేవి పాల్గొన్నారు.

ఇంటర్ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లాలోని మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల గత మూడు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి"హ్యాట్రిక్"సాధించడంతోమంగళవారం కళాశాల ప్రాంగణంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,,తల్లిదండ్రులు, గ్రామస్తులు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. అలాగే జనరల్, వృత్తి విద్యా కోర్సులలోని ప్రతిగ్రూపులో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను గ్రామస్తులతో కలిసి నిర్వహించిన సభలో అభినందించారు. ప్రిన్సిపాల్ (ఇంచార్జ్) డాక్టర్.డి సుధాకర్, అధ్యాపకులు నాగేశ్వరరావు, మాధవి లత, ఆనందలక్ష్మీనారాయణ, ఏ. వాసు బాబు, టి శ్రీనివాసరావు, గౌరమ్మ, ఆర్ విజయభేరి, గ్రంథాలయ అధికారి వి.సర్వారెడ్డి బ్యాంకు విశ్రాంతి అధికారి మండవ(బుజ్జి) కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

భవన మరమ్మతులకు నిధులు కేటాయించండి

విశాలాంధ్ర-గన్నవరం : స్థానిక దళితవాడలో అంబేద్కర్ పార్కులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అనంతరం యేసు బాబు ఎంఆఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ దళిత వాడ అంబేద్కర్ పార్క్ లో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకటరావు కి దళిత వాడ అంబేద్కర్ భవనము యొక్క స్లాబ్ మార్పులు చెయ్యాలని వినతిపత్రం అందజేయడంతో సానుకూలంగా స్పందించి, భవనమును పరిశీలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో యమ్ ఆర్ పి యస్ నాయకులు మంద వేణు బాబు, అధికారి ప్రతినిధి కోట కృష్ణ మోహన్, అగ్నిపర్తి అంబేడ్కర్, హై కోర్ట్ అడ్వొకేట్ తోమండ్రు విజయసారథి, దేవరపల్లి రాబర్ట్ జాన్సన్, అడ్వొకేట్ నల్లమోతు రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సమీక్ష



విశాలాంధ్ర-గూడూరు : గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మండలంలోని 22 ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని మరియు వేసవికాలం కావున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూ ఎస్ మరియు ఇరిగేషన్ అధికారులను కోరారు, సమస్యలు పరిష్కరించేందుకు తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో డి సి చైర్మన్ పోతన స్వామి, మండల , మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పొన్నూరు: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకో వడం వలన రక్తహీనత తగ్గి ఆరోగ్యవంతంగా ఉంటారని పొన్నూరు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల అన్నారు. మంగళవారం 7వ వార్డు డీపీసీ కాలనీలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్ర మంలో మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో పౌష్టికాహార పక్షోత్సవాల ప్రాధాన్యతను వివరించారు.

నేడు గుంటూరులో వీఆర్వోల సంక్షేమ సంఘం సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గుంటూరు నగరంలోని రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహి స్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ రామ దాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ముత్తినేని నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారని, సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ ప్రభుదాస్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర రాజులు పాల్గొంటారన్నారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న వీఆర్వోల సమస్యలపై సమావేశంలో చర్చించి పలు తీర్మానాలు చేయనున్నామన్నారు. వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని రామదాసు కోరారు.

భూ రీ సర్వేపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-దుగ్గి రాల: మండల కేంద్ర మైన దుగ్గిరాలలో భూముల రీ సర్వే పై మంగళవారం అధికారులు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఐ.సునీత మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు భూములకు సంబంధించిన రీ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుగ్గిరాల పంచాయతీ కార్యా లయంలో బుధవారం సాయంత్రం నాలుగు గంట లకు రి సర్వేపై గ్రామ సభ జరుగుతుందని చెప్పారు. సభకు గ్రామంలోని రైతులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు. ర్యాలీలో ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, ఆర్ఐ త్రివేణి, డిప్యూటీ ఎంపీడీవో జవహర్లాల్ నెహ్రూ, మండల సర్వేయర్ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి వివేకానంద, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్వాసన వెదజల్లుతున్న తాగునీరు

విశాలాంధ్ర-పొన్నూరు: మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మంగళవారం మున్సిపల్ మంచినీరు దుర్వాసన వెదజల్లుతూ త్రాగుటానికి ఇబ్బందికరంగా ఉన్నాయని వార్డు ప్రజలు మీడియాకు తెలిపారు. గత రెండు రోజుల నుండి త్రాగునీరు ఇదే విధంగా వస్తున్నాయని ఆరోపించారు. సచివాలయ సిబ్బందికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని త్రాగేందుకు ప్రైవేటు వాటర్ ప్లాంట్ దగ్గర నీరు కొనుగోలు చేసి త్రాగవలసి వస్తుందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి స్వచ్ఛమైన త్రాగునీరును అందించాలని వార్డు ప్రజలు కోరారు.

విజ్ఞాన్స్‌ను సందర్శించిన గానన్ వర్సిటీ ప్రతినిధి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీని యూఎస్ఏ లోని గానన్ యూనివర్సిటీ ప్రతినిధి ప్రొఫెసర్ డాక్టర్ సి.అగర్వాల్ మహేష్ మంగళవారం సందర్శించారు. వర్సిటీ లోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకా నికల్ ఇంజనీరింగ్, ఆఫీస్ ఆఫ్ ఐక్యూ ఏసీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ సి.అగర్వాల్ మహేష్‌తో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యే కంగా సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లా డుతూ విజ్ఞాన్స్ వర్సిటీ, గానన్ యూని వర్సిటీ మధ్య మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్య, పరిశోధనా రంగా ల్లో సహకారాన్ని అభివృద్ధి చేసే ఉద్దే శంతో మూడు ముఖ్యమైన కార్యక్రమా లను ప్రారంభించామన్నారు. అందులో ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్, కోలాబొరే టివ్ హారిజన్స్ : జాయింట్ రీసెర్చ్ ఇనిషియేటివ్స్, ట్విన్నింగ్ డిగ్రీ ప్రోగ్రా మ్‌లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్ర మాల ద్వారా ఇరువురు విశ్వవిద్యాల యాల అధ్యాపకులు పరస్పర సందర్శ నలు చేయడం ద్వారా నూతన బోధనా పద్ధతులు, పరిశోధనా పరిజ్ఞానాన్ని పంచుకుంటున్నారని చెప్పారు. విద్యా ర్థులకు అంతర్జాతీయ స్థాయిలో అధ్య యన, పరిశోధన అవకాశాలు అంద నున్నాయని వెల్లడించారు. విద్యార్థులు మొదటి రెండు సంవత్సరాలు విజ్ఞాన్ యూనివర్సిటీలో, తదుపరి రెండు సంవత్సరాలు గానన్ యూనివర్సిటీలో చదివి, అంతర్జాతీయ గుర్తింపు కలిగిన డిగ్రీ పొందే అవకాశం కలుగుతోందని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కరుణాకర్‌రెడ్డి అసత్య ఆరోపణలు: దేగల

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మం ది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పు డు ప్రచారం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేష న్ చైర్మన్ దేగల ప్రభాకర్ మండిప డ్డారు. మంగళవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కరుణాకర్‌రెడ్డి అసత్య ఆరోపణలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నా యన్నారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీ పై వైసీపీ రోజుకో తప్పుడు ప్రచారం చేస్తుందని, గోశాలలో 100 ఆవులు చనిపో యాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. కరుణాకర రెడ్డి ప్రెస్‌మీట్‌లో చనిపో యినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో..వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

కుంచనపల్లిలో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు శనివారం లబ్ధిదారులకు మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో పంపిణీ చేశారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన మద్దిరాల పార్వతి రూ. 48996 వేలు, కుంచనపల్లి వెంకట రామ నరేంద్ర రూ.26,218 వేల విలువైన చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, దాశెట్టి అరుణ, గంధం శ్రీనివాసరావు, నాగార్జున, జనసేన నాయకులు కొప్పూరి సురేష్, పసుపులేటి అశోక్, తోటకూర ప్రవీణ్, గద్దం మురళీకృష్ణ అందజేశారు.

కొప్పురావూరువాసికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌లో స్థానం

విశాలాంధ్ర-పెదకాకాని : మండల పరిధిలోని కొప్పురావూరు నివాసి స్ఫూర్తి మహిళా సంక్షేమ అభివృద్ధి సంస్థ ప్రెసిడెంట్ టి.ఉషారాణి 17 దేశాల నుంచి 2024 డిసెంబర్ 1వ తేదిన సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు మాస్టర్ అగస్టీన్ దండంగి వారి ఆధ్వర్యంలో వీడియో రికార్డు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం జరిగింది. గంటసేపు నాన్ స్టాప్ కీబోర్డ్ 1090 మంది బుక్ లైన్‌లో ప్లే చేశారు. వీడియోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ వారు వీక్షించి ఎంపిక చేశారు. హైదరాబాద్ మణికొండలో నిర్వహించిన ప్రోగ్రాంలో హిల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండంగి, ముఖ్యఅతిథులు బ్రదర్ అనిల్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్ బహుకరించారు. స్ఫూర్తి మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షులు మాట్లాడుతూ సంగీతం పట్ల మక్కువ పెంచాలని ఆనంద జీవితానికి మార్గాలను చూపాలని భారతదేశంలో పుట్టిన ప్రతిఒక్కరూ ఏదో విధంగా దేశానికి సేవలు చేయాలని కోరారు.

దేవస్థానంలో సతీష్ పూజలు

విశాలాంధ్ర-కాకు మాను : మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం మండలపరిధిలోని కొండపాటూరు శ్రీపోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

చిన్నారుల పోషణపై అవగాహన

విశాలాంధ్ర-పెదనందిపాడు : పౌష్టికాహార పక్షోత్సవాలలో భాగం గా మండల పరిధిలోని పెదనందిపాడు ఎన్టీఆర్ కాలనీ, పాలపర్రు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం సూపర్‌వైజర్లు వై.రాజ్యలక్ష్మి, వి.అరుణలు మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుంచి 1000 రోజుల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లి పాల ఆవశ్యకత, అనుబంధ ఆహారంపై తల్లులకు, గర్భ వతులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుని కె.రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకాయమ్మ, ఎన్.హుస్సేన్ బి, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- పొన్నూరు: నండూరు గ్రామంలో మంగళవారం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ తిరునాళ సందర్భంగా శ్రీ పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం నండూరు, ఇటికంపాడు గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో తిరునాళ సందర్భంగా దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తాలూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, పొన్నూరు టౌన్ నాయకులు ఆకుల గోపి, సొంగ సత్యనారాయణ, గ్రామ నాయకులు మాధవరెడ్డి నాగరాజు ఉప్పు గోపి, సంకటి నాగమల్లేశ్వరరావు, తాళ్లూరి నాగరాజు, అక్కిరెడ్డి పవన్, తాళ్లూరి అర్జున్, జన సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్ వార్షికోత్సవం.. చిన్నారుల సందడి

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక రైల్వేస్టేషన్‌రోడ్డు బాలాజీరావుపేటలోని నెహ్రూనికేతన్ ఇంగ్లీషు మీడియం యూపీ పాఠశాలలో సోమవారం రాత్రి వార్షికోత్సవ వేడు కలు ఘనంగా జరిపారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల కాన్వొకేషన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరపడంతో పాటు విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు సంబంధించిన నమూ నాలను తయారుచేసి అందులోని అంశాలను వారి తల్లిదం డ్రులకు వివరించడం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. లఘు నాటికలు ప్రదర్శించడంతో పాటు చిన్నారులు చేసిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు అందరినీ అలరించారు. కొందరు చిన్నారులు పలు వేషధారణలో పాఠ్యాంశాలలో తాము నేర్చుకున్న అంశాలను లఘు నాటికల రూపంలో ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మురళీకాంత్ వి దాసరి మాట్లాడుతూ నేటి విద్యార్థులకు చదువు కేవలం విజ్ఞానం పెంచడమే కాకుండా వారిలోని సృజనాత్మకతను వెలికితీసేలా ఉండాలని అన్నారు. కేవలం మార్కులకే ప్రాధాన్యత ఇవ్వకుండా పిల్లల సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే కరికులంని అమలుచేయడంలో నెహ్రూ నికేతన్ ముందుంటుందని, అందులో భాగంగానే వచ్చే విద్యా సంవత్సరం నుండి 1 నుండి 5వ తరగతి వరకు టెక్‌బుక్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, అగ్‌మెంటెడ్ రియాల్టీ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించి విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు. ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ గీతాకాంత్ మాట్లాడుతూ వార్షిక నివేదికను సమర్పిస్తూ ఈ విద్యా సంవత్సరం అవలంభించిన పలు ప్రయోగాత్మక అంశాలను తెలియ జేశారు. రానున్న పోటీ ప్రపంచంలో మనగలిగేలా నెహ్రూ నికేతన్ బాలబాలికల్ని తీర్చిదిద్దుతున్నట్లు ఆమె తెలియజేశారు. నేటి విద్యావిధానం పట్ల తల్లిదండ్రులకు కూడా అవగాహన పెంచవలసిన అవసరం ఉందని ఆమె తెలియజేశారు. పిల్లలందరూ నిర్భ యంగా వేదికపై ప్రదర్శనలివ్వడం చూసి అందరూ ప్రశం సించారు. పలుపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు, పతకాలు అందించి అభినందిం చారు. పిల్లల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న నెహ్రూనికేతన్ యాజమాన్యాన్ని స్థానికులు ఘనంగా సత్కరించారు.

విశాలాంధ్ర

మదమంచిపాడు తిరనాళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : మదమంచిపాడు వీరాంజనేయులు స్వామివారి తిరనాళ్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యానికి తావులేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. మంచినీళ్లు, శాంతిభద్రతల నుంచి తీర్థప్రసాదాల వరకు లోపాలకు తావులేకుండా చర్యలు ఉండాలని ఆదేశించారు. ఈ నెల 17నుంచి ప్రారంభం కానున్న తిరునాళ్లపై మంగళవారం వినుకొండ తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ భక్తుల సౌకర్యమే ప్రథమ ప్రాధాన్యమన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా తాగునీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండ తీవ్రతకు గురికాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మరీ ముఖ్యంగా పోలీస్, దేవా దాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడే ఉండి అన్నీ పర్యవేక్షిస్తారన్నారు. పంచాయతీరాజ్ సిబ్బంది పారిశుధ్యం పనులు చూస్తారని... మొత్తం ఏర్పాట్లను తాహసీల్దార్ సమన్వయం చేస్తారన్నారు. ఎక్కడా సమన్వయం లోపం రాకూడదన్నీ ఈ సందర్భంగా అధికారులందరికీ ఆయన స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం వినుకొండ నుండి మదమంచిపాడు వీరాంజనేయ స్వామి ఆలయ వద్దకు ఆర్టీసీ బస్సులు 5 నడుపుతున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా టికెట్ ధర 20 రూపాయలుగా నిర్ణయించినట్లు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే మరిన్ని బస్సులు నడుపుతారని జీవి అన్నారు. మద్యం విక్రయాలు జరక్కుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులతో సహా 200 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ నాయక్, దేవాదాయ శాఖ సుధాకర్ రెడ్డి, ఫైర్ స్టేషన్ నాగేశ్వరరావు, ఆర్టీసీ డిఎం నాగేశ్వరరావు, ఎస్. టీ. ఐ ధనలక్ష్మి, సీఐ శోభన్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని గాంధీ నగర్, రవ్వారం గ్రామాలలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం మంగళవారం పరిశీలించారు. ఈ క్షేత్ర సందర్శనలో వరి, మినుము పంట కోత దశలో వడగండ్ల వర్షం పడటం వలన గింజలు రాలి, తద్వారా కొంతమేరకు దిగుబడులు తగ్గుతున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక పంట నష్టం వివరాల నివేదికను ఉన్నతాధికారులు లకు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సునీత, జాహ్నవి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యాదవ సంఘం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాంబాబు

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర యాదవ సంఘం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వినుకొండ నియోజకవర్గానికి చెందిన నంబుల రాంబాబు యాదవ్‌ను నియమించినట్లు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ రావు యాదవ్ మంగళగిరి లోని యాదవ కేంద్ర కార్యాలయంలో ఓ ప్రకటనలో తెలిపారు. నంబుల నియామకంపై పల్నాడు జిల్లా యాదవ సోదర, సోదరీమణులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ. యాదవ సమాజం అనేక రంగాల్లో వెనుకబాటుకు గురవుతుందని, అన్ని వర్గాలతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండేలా కృషి చేస్తానని అన్నారు.

బర్లీ పొగాకు రైతుల సమస్యలపై నేడు ధర్నా

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలని, వారికి గత ఏడాది ఇచ్చిన విధంగా ధర చెల్లించి పొగాకు నిల్వలను కొనుగోలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజామోహనరావు, సిపిఎం నాయకులు పేరు బోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, విసికె పార్టీ నాయకులు వంజా ముత్తయ్య లతో పాటు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలకు చెందిన నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

మరో ఇసుక లారీ పట్టివేత

విశాలాంధ్ర - దాచేపల్లి : ప్రకాశం జిల్లా చినగంజాం నుంచి తెలంగాణ వైపునకు వెళ్తున్న ఇసుక లోడు లారీని మంగళవారం పొందుగుల సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు పట్టుకున్నారు. తగిన పత్రాలు లేకపోవడంతో లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ చెప్పారు. అంతకు ముందు పట్టుకున్న రెండు ఇసుక లారీలను భూగర్భ గనుల శాఖ అధికారులకు అప్పగించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: సెంటెన్స్ హైస్కూల్లో ఆవరణలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు అత్తి మల్ల రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని, అనంతరం పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ వద్ద ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఈసీజీ, ఈకో, బీపీ, షుగరు, గుండె జబ్బు తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు ఇస్తారని తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు మజ్జిగ, లస్సీ పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏపీయూడబ్ల్యూజే అనుబంధ, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ ఆవరణలో డివిజన్ 2 శానిటేషన్ కార్యాలయం వద్ద మంగళవారం ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్, శానిటరీ ఇనస్పెక్టర్ సునీత పారిశుధ్య కార్మికులకు లస్సీ,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అడపా అశోక్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు సూచనల మేరకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. సీనియర్ జర్నలిస్టు తోట మల్లి కార్జున్ రావు, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రటరీ షేక్ దరియా వలి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు, కొండెపాటి రమేష్, పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు, అమ్మనబ్రోలు శివనారాయణ, రావిపాటి రాజా, శానిటరీ ఇనస్పెక్టర్ సునీత శానిటేషన్ మేస్త్రీలు బైరా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సేవ భావంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - వినుకొండ : ప్రతి విద్యార్థి దేశభక్తిని పుణికి పుచ్చుకొని నిజాయితీ క్రమశిక్షణతో ఆపదలో ఉన్నవారికి సాయం చేయడానికి ముందుకు రావాలని, నేటి బాలలే రేపటి భారత పౌరులని ప్రధానోపాధ్యాయురాలు పి.హవీలా పిలుపునిచ్చారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా మంగళవారం వినుకొండ బాలుర ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్ అండ్ గైడ్స్ ట్రూప్ యూనిట్ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్ వ్యవస్థాపకుడు బెడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తొలి బ్యాచ్‌లోని 26 మంది విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్ దుస్తులు అందజేసి స్కౌట్ విధి విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ పీడీ. కే .ఉదయరాజు, టీచర్లు డి. జ్యోతి, ఏ. విజయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ బలోపేతమే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర- పెదకూరపాడు: కాలానికి అనుగుణంగా నూతన టెక్నాలజీని ఉపయోగించి విద్యావ్యవస్థని బలోపేతం చేయటమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కమిటీ డైరెక్టర్ గంగాధర్ అన్నారు. పెదకూరపాడు మండల పరిధిలోని గార పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమావేశం ఒక చారిత్రాత్మక ఘట్టమని. ఇటువంటి వినూత్న కార్యక్రమాలు తలపెట్టటం చంద్రబాబుకే సాధ్యం అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో సుమారు కోటిమంది పాల్గొంటున్నారని అన్నారు. ఇది గిన్నిస్ బుక్ లోకి ఎక్కే కార్యక్రమం అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయు లతో పాటు, తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని అన్నారు. పేదరికాన్ని జయించటం విద్యతోనే సాధ్యం అని తెలిపారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, మక్కెన సాగర్, మేడ రమణ, మాగులూరి కృష్ణారావు, పెనుముచ్చు రమేష్, వీరగంధపు గౌతమ్, కొండమీది రమాదేవి, గద్దం రామారావు, పుష్పావతి, మల్లెల వాసవి, పొదిలి కోటేశ్వరరావు, హై స్కూల్ హెడ్ మాస్టారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు చెన్నకేశవ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-మాచర్ల : శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న రథోత్సవం అత్యంత వైభవంగా జరుగునుంది. రథోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రజలు భారీగా తరలి రానున్నారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల నుండి లక్ష్మి చెన్నకేశవ స్వామి రథంపై పాత మాచర్ల లోని చెన్నకేశవాలయం నుండి బురుజు సెంటర్ వరకు ఊరేగింపుగా భక్తులకు దర్శన మివ్వనున్నారు. అత్యంత వైభవంగా జరగనున్న రథోత్సవానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరుకానున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యాన రథోత్సవానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు రానుండడంతో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకర్ రావు గట్టి బందోబస్తుకు ప్రణాళికలు రూపొందించారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కారంపూడి: మండలంలోని స్థానిక సెయింట్ జోన్స్ హై స్కూల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్,రెవరెండ్ మర్రి అనిల్ కుమార్ కేక్ కట్ చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ జీవన విధానం, ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా, రాజ్యాంగం నిర్మాతగా అంబేద్కర్ వ్యవహరించిన తీరు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ బీనోమ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నసంతర్పణ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో వినుకొండ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. సొసైటీ సీఈవో ఎండి. రాజు, చేతుల మీదుగా అన్నం పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ. నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో పేదలకు, వితంతువులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలానే పేద విద్యార్థులకు నోటు బుక్స్ మెటీరియల్స్, హాస్పిటల్‌లో ప్రసవ మహిళలకు మెడికల్ కిట్లను త్వరలోనే అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వినుకొండ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ సభ్యులు ట్రెజరర్ ఎం. రమేష్ బాబు, సెక్రెటరీ ఎం. ప్రవళిక, సభ్యులు ఎన్. బ్రహ్మయ్య, టి.వెంకటకృష్ణ, టి శ్రీను వీరాంజి, కే బజాక్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-నూజెండ్ల: సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల రాజు, కమిటీ సభ్యులు మందా లింగయ్య, అక్కులు, కోటేశ్వరరావు, దావీదు, యోగిరాములు, వారణాసి పాల్గొన్నారు.

వికలాంగులకు కాలనీని ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-మాచర్ల : అర్హులై ఇల్లులేని వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషా వలి ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ బి.కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. పాషావలి మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రధాన రహదారుల వెంట, రవాణా సౌకర్యం ఉండే ప్రాంతంలో వికలాంగులకు స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న వికలాంగులకు రాయితీలతో కూడిన పథకాలను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్వో కిరణ్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సంఘం నాయకులు అన్వర్ భాషా, మరియు అబ్దుల్ కలాం సేవా సమితి వికలాంగుల విభాగం నాయకులు యు అంజిబాబు, ఎం శంకర్, టీవీ నాగేశ్వరాచారి పాల్గొన్నారు.

సమాజాన్ని తట్టి లేపేది కవిత్వం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా రచయితల సంఘం ప్రతినెలా నిర్వహిస్తున్న కవిత్వంతో కాసేపు కార్యక్రమాన్ని ఈ నెల సంఘం ఉపాధ్యక్షులు షేక్ కాశింబి స్వగృహంలో నిర్వహించినట్లు సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభాని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంగీత సాహిత్య ప్రముఖులు భూసురపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కవిత్వం అర్థాన్ని, విశిష్టతను విశ్లేషించారు. గుంటూరు జిల్లా రచయితల సంఘం వారు ఈ కార్యక్రమాన్ని ప్రతినెలా ఒక సభ్యుని ఇంట్లో జరపడం బాగుందని ఇది ఆపకుండా నిరంతరం కొనసాగించమని సూచించారు. అనంతరం పాల్గొన్న కవులందరూ తమ స్వీయ కవితతో పాటు తమకు నచ్చిన సమకాలీన కవుల కవితను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కవులు తాటికోల పద్మావతి, చుండూరు శేషుమాంబ, పింగిలి భాగ్యలక్ష్మి, నానా, వశిష్ట సోమేపల్లి, పి.బలరాం, మెట్టు శ్రీనివాసరెడ్డి, సి.సురేష్, గిరిభూషణరావు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తూ గత రెండు సంవత్సరాలుగా జీతాల విషయంలో సమస్యలను ఎదుర్కొంటున్నామని ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.నిరంజన్, కార్యదర్శి బి.సందీప్ కుమార్, కోఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరి నగర పరిధిలోని ఆటోనగర్‌లో గల ఏపీఐఐసీసీ కార్యాలయం వద్ద ఏపీ ఎంసీఏ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం హెల్త్ వెల్నెస్ సెంటర్ సెల్ నోడల్ ఆఫీసర్ శ్యామల ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్రహ్మణ్యంకు, వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎంసీఏ అధ్యక్షులు ఎన్.నిరంజన్, కార్యదర్శి బి.సందీప్ కుమార్, కోఆర్డినేటర్ వినోద్ కుమార్ నాయక్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ప్రవల్లిక, కార్యదర్శి లింగరాజు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ఉషారాణిలు మాట్లాడుతూ గత

ఆరు సంవత్సరాలుగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో పని చేస్తున్న మా సమస్యలను మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులను కలిసి చెప్పుకోవడానికి వచ్చామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, ఈపీఎఫ్ పునరుద్ధరించాలని, క్లినిక్ బకాయిలు వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలని, నిర్దిష్టమైన జాబ్ చాట్ అందించాలని ఎఫ్ఆర్ఎస్ నుంచి సీహెచ్ఓలను మినహాయింపు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్స్‌ఫర్, పితృత్వ సెలవులు మొదలగున్నవి అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ ఆఫీసర్లుగా ఆరు సంవత్సరాలు తర్వాత రెగ్యులర్ చేయాలని వారు అన్నారు. అదేవిధంగా 2019 నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న మేము గత రెండు సంవత్సరాలుగా జీతాల విషయంలో తీవ్ర నిరాశను ఎదుర్కొంటున్నామని, 2023లో ఎన్‌హెచ్ ఉద్యోగులందరికీ 23 శాతం వేతన సవరణ ఇచ్చినప్పటికీ అప్పుడు మాకు వేతన సవరణ చేయకపోగ ప్రతినెల ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చేసిన తీవ్ర జాప్యం వలన మేము మా కుటుంబాలు ఆర్థికమైన ఇబ్బందుల్లోకి వెళ్లిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 2023 జూలై నుంచి ఆన్‌లైన్ విధానంలో చెల్లింపులు జరిపిన పీబీఐలో ఉన్నటువంటి అవకతవకలు వలన కూడా మేము చాలా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మమత, రాజీవ్, నంద్యాల జిల్లా అధ్యక్షులు శివకృష్ణ, సత్యసాయి జిల్లా అధ్యక్షులు కార్తీక్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు గణేష్ కుమార్, మన్యం జిల్లా అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర - దాచేపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని ఈపూరు మండలం ఇన్చార్జి ఈటీపీఆర్డీ నాగెండ్ల రత్నం సంఘస్థులకు పిలుపునిచ్చారు. ఇరికేపల్లిలోని మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు నాగెండ్ల సుమతీరత్నం ఆధ్వర్యంలో స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చిలో సోమవారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ తగరం ప్రేమయ్య నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారధి ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మాతంగి రాంబాబు, కమిటీ పెద్దలు నాగెండ్ల యాకోబు, పట్రా ఆనందరావు, నాగెండ్ల యేషయ్య, మాతంగి రాంబాబు, నాగెండ్ల మధు, సంఘ పెద్దలు, సంఘస్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు పాటు పడాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని డి 6 ఎండి, డి జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం బ్రాడీపేట లోని కొరటాల భవన్‌లో వీసీకే మహిళా విభాగం అధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు కైలా జయసుధ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ జీవన దృక్పథం ఆదర్శనీయమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ

సుదర్శన్ మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కైలా జయసుధ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తొలిత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మహిళా విభాగం వందనాలు, అధ్యక్షురాలు జయసుధ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ నేతలు పీవీ రమణయ్య, ఉగ్రం సాంబశివరావు, బీఎస్పీ జిల్లా నాయకులు సిహెచ్.వాసు, బహుజన సంఘాల జేఏసీ నేత నామతోటి ఉదయ శంకర్, బహుజన పొలిటికల్ సెంటర్ నాయకులు సాదు మాల్యాద్రి, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళల అభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడానికి కారణం ఆయనకున్న విద్య అని, అసమానతలపై పోరాటం చేసిన భారత భాస్కరుడు అంబేద్కరని వెడ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం స్వర్ణలత దేవి అన్నారు. కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంతోష్ నగర్‌లో కార్డ్స్ అంతర్ కళాశాలల సమావేశం, అంబేద్కర్ జయంతి సభ జరిగింది. గుంటూరు కార్డ్స్ కళాశాలల కరస్పాండెంట్ ఎం సత్యవాణి అధ్యక్షత వహించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో రాణించే విధంగా తమ కళాశాలలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ముఖ్యఅతిథి డాక్టర్ యం స్వర్ణ లతాదేవి తనప్రసంగాన్ని కొనసాగిస్తూ మహిళలు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి

చెందుతుందని అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చదువుకోవాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.ప్రశాంతి మాట్లాడుతూ రెండు సంవత్సరాల వృత్తి విద్యతో భవిష్యత్తు పునాదులు వేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని, నైతిక విలువలకు, సామాజిక సేవకు మా కళాశాలలో ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని అన్నారు. అనంతరం కళాశాల టాపర్స్ బి.హవీలా రాణి బాయి (నర్సింగ్) రవికుమారి (యం.ఎల్.టి.) లను ఘనంగా సత్కరించారు.

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-తాడేపల్లి : పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి మంత్రి లోకేష్ మాట నిలబెట్టుకున్నారని మహానాడు 22, 23 వార్డులకు చెందిన మహిళలు అన్నారు. మంగళవారం లోకేష్ చిత్రపటానికి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, అన్నెం కుసుమ, గంధం సురేష్, లత, అశోక్, నరేంద్ర, రమాదేవి, ఈశ్వరి, కృష్ణవేణి, విశాల, పర్వీన్, అక్బర్, శ్యామ్, డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆర్కా హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో గుంటూరు జిల్లా పోలీస్ విభాగ పోలీసులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అనుమతి మేరకు స్థానిక పోలీస్

కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ రత్న స్వామి, ఆర్ఐలు రామకృష్ణారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SUGUNANA LATHA LAM (Old Name), W/o. Devarapalli Aruna Bhaskar Vani Nadh, Resident of Flat No:301, Door No: 92-16-1516, Mallareddy Nagar 3rd Lane, AT Agraharam Extension, Guntur, Guntur District, Andhra Pradesh - 522004. I have changed my name as LAM SUGNANA LATHA (New Name) W/o. Devarapalli Aruna Bhaskar Vani Nadh. Hereafter my name is known as LAM SUGNANA LATHA (New Name) W/o. Devarapalli Aruna Bhaskar Vani Nadh.

దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, నగరం మండలం, పెదపల్లి గ్రామ కాపురస్తురాలు మద్దసాని రామారావు గారి భార్య రామకోటేశ్వరమ్మ అను నేను ది.04.03.2025వ తేదీన పొన్నూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో ద.నెం. 1543/2001రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజును సంచిలో పెట్టి తీసుకొని జిరాక్స్ కొరకు పెదపల్లి నుండి చినమట్లపూడి ఆటోలో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. సదరు దస్తావేజు దొరికిన వారు ఈ క్రింది మొబైల్ నెం. 6304161938లో సంప్రదించగలరు.

డాక్యుమెంట్స్ పోయినవి

గుంటూరు జిల్లా, స్వర్ణ భారతీనగర్ 27వ లైన్, అడవితక్కెళ్ళపాడు గ్రామ కాపురస్తుడు కొప్పుల వెంకటేశ్వర్లు, తండ్రి చంద్రయ్య వయస్సు 59 సం॥ ది. 12-04-2025వ తేదీన కంచికచర్ల వెళ్లి తిరిగి అదేరోజు బస్సు ఎక్కి విజయవాడ బస్టాండ్‌లో దిగినాను. నేను టిఫిన్‌చేసి గుంటూరు బస్సు ఎక్కుదామని రోడ్డుమీద ఉన్న టిఫిన్ బండి దగ్గర టిఫిన్ తిని బస్టాండ్‌మీదికి వచ్చుచుండగా నా చేతిలో ఉన్న బ్యాగ్‌లో నుండి ఒక చిన్న ప్లాస్టిక్ కవర్ జారిపోయినది. అందులో నా కుమార్తెకు వ్రాసి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 4364/2004 ది.07-01-2004 పోయినది. మరియు ఒరిజినల్ ఆధార్‌కార్డు పోయినది. ఎవరికైనా దొరికినచో పై తెలిపిన అడ్రస్‌కు గాని, ఈ క్రింది ఫోన్ నెం. 7036999050కు తెలియపరచగలరు.

కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం: శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు రాష్ట్రాలలో బహుళ ప్రయోజనాలను అందిస్తున్న కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందామని ప్రముఖ శాస్త్రవేత్తలు ప్రొఫెసర్ ఏఆర్. రెడ్డి, సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ మోహనరావు, జన విజ్ఞాన వేదిక మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర ప్రొఫెసర్ బీఎన్ రెడ్డి, జనచైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జీవశాస్త్ర నిపుణులు గోపాలకృష్ణ పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కోనోకార్పస్ మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై మీడియా సమావేశం వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, యోగివేమన విశ్వవిద్యాలయం మాజీ వైస్

ఛాన్సలర్ కోనోకార్పస్ మొక్కపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పరిశోధనలు జరిపిన ప్రొఫెసర్ ఏఆర్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలన్నిటిలో అత్యధిక కార్బన్ డై ఆక్సైడ్‌ను తీసుకొని అత్యధిక ఆక్సిజన్‌ను అందిస్తున్న మొక్క కోనోకార్పస్ అని తన పరిశోధనలో తేలిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోనోకార్పస్‌పై జరిపిన పరిశోధనలన్నీ మంచి ప్రయోజనాలున్నాయని పేర్కొన్నాయన్నారు. తక్కువ నీరున్నా బ్రతుకుతుందని, ఎలాంటి నిర్వహణ వ్యయం ఉండదని, తెలుగు రాష్ట్రాలలో అపోహలను నమ్మి మంచి ప్రయోజనాలు గల కోనోకార్పస్ మొక్కలను నరకవద్దని విజ్ఞప్తి చేశారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ బాధ్యతాయుత స్థానంలో, గౌరవప్రదమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కోనోకార్పస్ మొక్క ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుందని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలుగు రాష్ట్రాలలో వాల్టా చట్టాన్ని అమలు చేయడం లేదని, చెట్లను నరికిన వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో చెట్లను నరకడం మనుషులను నరికినట్లే భావించాలని తీర్పునిస్తూ ప్రతి నరికిన చెట్టుకి లక్ష రూపాయల పెనాల్టీ విధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఉత్సాహంగా కొనసాగుతున్న జనసేవా దళ్ శిక్షణ

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేవాదళ్ శిక్షణ రాష్ట్రస్థాయి తరగతులలో భాగంగా ఆరవ రోజు యువత ఎంత ఉత్సాహంగా పాల్గొని శిక్షణ పొందుతున్నారు. మంగళవారం మంగళగిరి మండలంలోని చిన్న కాకాని గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేవా దళ్ శిక్షణ తరగతులకు ఇన్ స్ట్రక్టర్ లుగా నూతలపాటి వెంకటేశ్వరరావు, పియల్ వెంకటేశ్వరరావు, హేమ శంకర్, మురళీలు, వ్యవహరిస్తున్నారు. వీరి శిక్షణలో యువత ఎంతో ఉత్సాహంగా శిక్షణను తీసుకుంటున్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, పొదిలి మరియదాసు, కుక్కమల్ల ధను సందర్శించారు.

పౌష్టికాహారం తప్పనిసరి

విశాలాంధ్ర-బొల్లాపల్లి: గర్భవతులు, బాలింతలు సరైన సమయాల్లో పౌష్టిక ఆహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని సీడీపీవో అరుణ అన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు ఏడవ పోషణ పక్షోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడీపీవో మాట్లాడుతూ గర్భిణీ నమోదు నుండి బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు సరైన పోషకాహారం ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తల్లులకు, గర్భిణీ స్త్రీలకు, బాలికలకు మిల్లెట్స్ గురించి, రక్తహీనత, చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర- పొన్నూరు: గుంటూరు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి.వి.రంగారావు మంగళవారం కొల్లూరు పట్టణంలోని నిడుబ్రోలు సామాజిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యశాలలో డాక్టర్స్, వైద్య సిబ్బంది రిజిస్టర్ ను పరిశీలించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉండేటట్లుగా, సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రగతి పై సంబంధిత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ కు తగు సూచనలు ఇచ్చారు. వైద్యశాలతో పాటు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

నేడు నాదెండ్లలో ప్రజాదర్బార్

విశాలాంధ్ర-నాదెండ్ల: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రజాదర్బార్ కార్యక్రమం జరగనున్నట్లు ఎంపీడీవో స్వరూప రాణి తెలిపారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు,గ్రామ స్థాయి అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ, మండల స్థాయి మీడియా ప్రతినిధులు హాజరుకావాల్సిందిగా కోరారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు తమ సమస్యలను నేరుగా తెలుపవచ్చని ఆమె సూచించారు.

పాఠశాలల పరిరక్షణకు ఎస్టీయూ సహకారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మండల, మున్సిపల్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించి ఆఫీసు సిబ్బంది సీఆర్పీలు సంబంధించిన రిపోర్టులు రికార్డులు తీసుకున్న విధంగా చర్యలు చేపట్టాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంఈవో ఎ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే స్టూడెంట్స్ కిట్స్ పాఠశాలకు చేరే విధంగా చర్యలు చేపట్టాలని హెచ్ ఎంలకు భారంగా ఉంచరాదన్నారు. చిలకలూరిపేట పట్టణంలో పోస్టులు లేని ప్రాథమిక పాఠశాలలైన వడ్డెర కాలని ,మద్ది నగర్, దాసరి కాలనీ, రజకకాలని రేషన్ సందర్భంగా పోస్టులు మంజూరు చేయాలి, ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహాలలో నూతన పాఠశాల కోసం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పెద కొండ్రు పాడులో ఉన్న పాఠశాలను అక్కడకు మార్చాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వద్దాను జయ ప్రకాష్, పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, మండల ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, ఎస్టియు రాష్ట్ర డైరీ కన్వీనర్ ఫోటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్యంపై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పారిశుద్ధ్యంపై మంగళవారం అవగాహన కల్పించారు. రోడ్డు పక్కన వేసిన చెత్తను, డంపింగ్‌లను తొలగించి, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కార్పొరేషన్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని ఇళ్ల వద్దకు వచ్చే వాహనాలలో వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, కూటమి నాయకులు, నగరపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుప్పరావుకాలనీ చెందిన కొండబాల రత్నకుమారికి రూ.1.64 లక్షలు, దండగిరి వెంకటేశ్వరమ్మకు రూ.36,218 వేలు, చింతకింది ఆదిలక్ష్మికి రూ.55 వేలు, లాల్‌బహదూర్ నగర్‌కు చెందిన గోలి ప్రకాష్‌కు రూ.55,730 వేలు, 9వ వార్డుకు చెందిన గుంటి నాగదీపికకు రూ.50 వేలు, 13వ వార్డుకు చెందిన షేక్ అనీసాకు రూ.33,332 వేల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ఎంతో మందికి ఆర్థికంగా చేదోడుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 13వ వార్డు అధ్యక్షులు షేక్ అమీర్, 9వ వార్డు అధ్యక్షులు వంగర సదాశివరావు, బట్టు చిదానంద శాస్త్రి, జంజనం వెంకట సుబ్బారావు, అనుముల శ్రీను, పందిరి వెంకన్న, షేక్ బాషు, షేక్ ఆరాఫత్, బిట్రా దుర్గారావు, అడిగోపుల రాము తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి పురస్కారానికి గాదె ఎంపిక

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతిని పురస్కరించుకుని రంగస్థల కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కందుకూరి విశిష్ట పురస్కారాలను అందచేయనున్నది. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ ప్రతిష్ఠాత్మక కందుకూరి విశిష్ట పురస్కారానికి గుంటూరు జిల్లా నుంచి ఉండవల్లి గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల, టీవీ, సినీ నటుడు, రచయిత, దర్శకుడు గాదె నాగ భూషణం ఎంపికయ్యారు. ఏప్రిల్ 16 సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే బహుమతీ ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయనకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకోనున్నారు. ఆయనకు కళారంగ ప్రముఖులు, ఉండవల్లి ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

కిల్కారి సేవలు గర్భిణీలకు వరం: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గర్భిణీ స్త్రీలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి సేవలు వారికి ఒక వరమని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కొర్ర విజయలక్ష్మి అన్నారు. మంగళవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు డిఎంహెచ్ఓ అధ్యక్షతన ఆశా నోడల్ అధికారుల సమావేశంలో 'కిల్కారి సేవలు గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీకి 4వ నెల మొదలుకొని బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరకు కిల్కారి సేవలు నిమిత్తం ఫోన్ కాల్స్ వస్తాయన్నారు. వారికి వచ్చినటువంటి కాల్స్ తల్లి బిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందజేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్స్ నెంబర్ 01244451660ను గర్భిణీ స్త్రీలు తమ మొబైల్‌లో సేవ చేసుకున్నట్లయితే ఆ నెంబర్ నుంచి వచ్చిన కాల్ కిల్కారి సేవలు గురించిన పూర్తి సమాచారాన్ని అందిస్తుందన్నారు. ఒకవేళ మరలా తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు చేసి వినొచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో కిల్కారిలో బాగా పని చేసిన ఆశాలకు డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ చేతుల మీదుగా గిఫ్ట్‌లను అందజేశారు. డీఐఓ డాక్టర్ శ్రావణబాబు, పీఓఎన్‌సీడీ డాక్టర్ రత్నశ్రీ, డీపీహెచ్ఎన్ఓ డాక్టర్ ప్రియాంక, హెచ్ఈఈ చంద్రశేఖర్, కిల్కారి రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ ఎల్.రాజు, డీసీఎం సురేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘననివాళి

విశాలాంధ్ర-పెద కూరపాడు: మండల పరిధిలోని కాశిపాడు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన రాష్ట్ర కమిటీ సభ్యులు భగత్ సింగ్, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముసుగోటి శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా గోపి. జూపూడి శ్రీనివాసరావు, తాటికొండ నరసింహారావు, ప్రేమ కుమార్, రహమాన్, భాస్కర్‌లు అంబేద్కర్ జీవిత గమనాన్ని వివరించారు. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, అంబేద్కర్ పుస్తకాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాశిపాడు అంబేద్కర్ యువత నాయకులు సత్యానందం, నీలం సూర్య రవి. అప్పారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పిడు గురాళ్ల : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండోవ రోజు ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ప్రయాణీకులకు, ఆర్టీసీ గ్యారేజ్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పలుచోట్ల మాక్ డ్రిల్ నిర్వహించారు. అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో ముందుగా సమాచారం ఇచ్చి సమీపంలోని అప్రమత్తం చేయడం లాంటి విషయాలపై వివరించారు. అశ్వని సినిమా హాల్, జీవి మాల్ నందు అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ ద్వారా అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో స్థానిక ఫైర్ అధికారి కె శ్రీనివాసరావు, ఆర్టీసీ డిఎం బి.కోటేశ్వర నాయక్, ఆర్టీసీ ఎంఫ్ ఎ రాజా, అశ్వని సినిమా హాల్ మేనేజర్ శ్రీ నివాసరావు, అగ్నిమాపక సిబ్బంది పి.వి.రమణ, జె.మణికంత, పి.ఎం దాసు, ఇ.ధర్మా నాయక్, వి. రామాంజనేయులు పాల్గొన్నారు.

అహింసా శాకాహార ర్యాలీ

విశాలాంధ్ర-విజయపురిసౌత్: స్థానిక నాగార్జున పిరమిడ్ ధ్యాన మందిరం,శ్రీ రుక్మిణీ సమేత శ్రీ కృష్ణ భగవాన్ సభ్యుల ఆధ్వర్యంలో అహింసా శాకాహార ర్యాలీని మంగళవారం చేపట్టారు. సభ్యులు ఫ్లగ్ కార్డులు చేతబట్టుకొని జీవ హింస చేయరాదంటూ నినాదాలు చేస్తూ కృష్ణవేణి పుష్కర్ ఘాట్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ పాల్గొని మాట్లాడారు.మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని ఎస్ఐ సూచించారు. ఆరోగ్యంగా ఉండాలంటే శాకాహారాన్ని తీసుకోవాలన్నారు. మూగ జీవాలపై ప్రేమ, కరుణ, దయ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఆర్ఓ మువ్వా వెంకటేశ్వర్లరావు,పిరమిడ్ మాస్టర్ జె.సతీష్,జె.శ్రీను(మెట్రిక్ శ్రీనివాస్) పాల్గొన్నారు.

తొలి అంతర్జాతీయ స్థాయి మ్యానుఫాక్చరింగ్ హబ్‌ను ప్రారంభించిన మేటర్ కంపెనీ

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : మేటర్ కంపెనీ గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని చంగోదర్‌లో తమ మొదటి అంతర్జాతీయ స్థాయి మ్యానుఫాక్చరింగ్ హబ్ ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. వేగవంత మైన ఉత్పత్తి, సృజనాత్మకతలే ప్రాధాన్యత గల అంశాలుగా ఈ కేంద్రా న్ని నిర్మించారన్నారు. ప్రస్తుతం ఈ సదుపాయంలో ఒకే షిఫ్ట్‌లో రోజుకు 25 వాహనాలను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఇది ఏడాదికి 1,20,000 యూనిట్ల సామర్థ్యానికి విస్తరిస్తుందన్నారు. మేటర్ ఎరా త్వరలో అనేక నగరాల్లో అందుబాటు లోకి రానుందన్నారు. మేక్ ఇన్ ఇండియా", "ఇన్నోవేట్ ఇన్ ఇండియా" కార్యక్రమాలను మద్దతుగా మేటర్ తయారీ కేంద్రం, వైబ్రేంట్ గుజరాత్ 2022 ఎంవోయూ కింద వచ్చే మూడు సంవత్సరాల్లో 2000 ఉద్యోగాలు సృష్టించనుందన్నారు.ౖఈ సందర్భంగా మోహల్ లాల్‌భాయ్, వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ, మేటర్ మాట్లాడుతూ, "ఈ మార్పు సందర్భం మేటర్ భారతదేశ ఈవి వ్యవస్థకు ఒక మైలురాయన్నారు. మేము టెక్నాలజీ ఆవిష్కరణల ద్వారా మొబిలిటీని తిరిగి నిర్వచించాలన్న మా కల ఈ కేంద్రంలో ప్రతిబింభిస్తోందన్నారు. అరుణ్ ప్రతాప్ సింగ్, వ్యవస్థాపకుడు సివోవో, మేటర్ మాట్లాడుతూ, "ఈ సదుపాయ ప్రారంభం మా నూతన ఆలోచనలు వినియోగదారుడికి కేంద్రంగా ఉండే లక్ష్యానికి తార్కాణమన్నారు.

22 వ తేది నుంచి ఉచిత వేసవి యోగా శిక్షణా తరగతులు

ప్రతి రోజూ ఉదయం 5.45 నుంచి 6.45 గంటలకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : నగరంలోని బందరురోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పోరేషన్ స్టేడియంలో ఆవరణలోని (ఈ బ్లాక్)తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి సందర్భంగా ఏప్రియల్ 22వ తేది నుంచి 45 రోజుల పాటు యోగాలో వేసవి ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ.నాగేశ్వరరావు, కార్యదర్శి పీవీ.రమణ ప్రకటనలో తెలిపారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వేసవి కాలంలో యోగా ఉచిత శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం (ఈ బ్లాక్) ఆవరణలో ప్రతి రోజు ఉదయం 5.45 నుంచి 6.45 గంటల వరకు, సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు యోగా గురువు అంకాల సత్యనారాయణ పర్యవేక్షణలో శిక్షణా తరగతులు జరుగుతాయని తెలియజేశారు. సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామంలో శిక్షణ ఇస్తామని వివరించారు. యోగాసనాలు, సూర్యనమస్కారాల సాధన వల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, ప్రాణాయామం చేయడం వల్ల మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. ఉద్యోగులు, వ్యాపారాలు, విద్యార్థులు, యువత నిత్యం ఎదురయ్యే ఒత్తిడిని ఈ యోగ సాధన వల్ల అదుపులో ఉంచుకోవచ్చునని వివరించారు. ఆసక్తి ఉన్న వారు ఏప్రియల్ 22వ తేదిలోగా 90147 46719 , రాజు, సుబ్రహ్మణ్యం గారు కు98487 32626 నెంబర్లలో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

దోచుకో దాచుకో ? : సింహాద్రి రమేష్

విశాలాంధ్ర-అవనిగడ్డ: శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ పై మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ధ్వజమెత్తారు. నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక బస్సుకా మద్యం పేదల బియ్యం దొడ్డదారిన అమ్మకాలు చేసి వదలకుండా శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు దోచుకుంటున్నారని సింహాద్రి ధ్వజమెత్తారు. గత వైసిపి ప్రభుత్వం లో మంజూరైన నిధులతో ప్రస్తుత అవనిగడ్డ కోడూరు రహదారి నిర్మాణ పనులు చేస్తున్నారని కాదని చెప్పగలరా అని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కుమారుడు అల్లుడు వారికి ఇష్టం వచ్చిన రీతిలో అవినీతికి పాల్పడుతున్నారని ఈ అవినీతిలో వారికి భాగం లేదని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చెప్పగలరా అన్నారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద కుమారుడా అల్లుడా అనేది కూడా నియోజకవర్గ ప్రజలకు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారన్నారు. మండలి పైడ్ ఆర్టిస్టులతో ప్రెస్ మీట్ పెట్టించి నాలాంటి గొప్ప వ్యక్తి మరి ఎవరు లేరు అనే విధంగా ఓదరగొట్టించుకోవడం ప్రస్తుత ఎమ్మెల్యేకి దక్కిందని ఆయనకు ఇటువంటి విషయాలు పెట్టిన విద్య లాంటిది అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుర్రం బసవయ్య. అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలకుర్తి పృథ్వీరాజులు

కందుకూరి పురస్కారానికి శామనపూడి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతి పురస్కరించుకుని ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం కళాకారులకు ఇచ్చే శ్రీ కందుకూరి విశిష్ట పురస్కారానికి ఎన్ టి ఆర్ జిల్లా నుంచి డాక్టర్ శామనపూడి వెంకటేశ్వరరావు ఎంపికయ్యారని కొత్తపేట ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు చెప్పారు. నేడు తుమ్మలి పల్లి కళాక్షేత్రంలో జరిగే అవార్డుల ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా వెంకటేశ్వరరావు అందుకోనున్నారని తెలిపారు. .డాక్టర్ శామనపూడి వెంకటేశ్వరరావు తమ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తుండటం తమకు గర్వకారణం అన్నారు. నాటక రంగంలో చంద్రమతి, చింతామణి మహిళల పాత్ర లు, అలాగే హరి శ్చంద్రుడు, నక్షత్రకుడు పాత్రలకు వెంకటేశ్వరరావు పెట్టింది పేరు. గతంలో పరిషత్ నాటకాలలో నంది అవార్డులు కూడా అందుకున్నారని ఆయన తెలిపారు. 45 ఏళ్లుగా నాటక రంగంలో చేసిన సేవలకు గాను ప్రత్యేక గుర్తింపు లభించిందని,ఆరు సంవత్సరాలు గా ఎటువంటి పుర స్కారాలు లేవని ఈ ఏడాది అవార్డులు ప్రకటించడం పట్ల వెంకటేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటేశ్వరరావు కు పురస్కారం లభించడం పట్ల ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షుడు టి.శేషయ్య, ప్రధాన కార్యదర్శి, కరెస్పాండెంట్ గోపిశెట్టి మల్లయ్య, కోశాధికారి జి. బాబా విజయ కుమార్, కార్యదర్శి కె. ఎల్.వి. మోహనరావు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మిత్ర హాస్పిటల్లో అందుబాటులోకి థులియం ఫైబర్ లేజర్ చికిత్సలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్ టౌన్) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న మిత్ర హాస్పిటల్ వైద్య బృందం.. తమ హాస్పిటల్లో మరో అత్యాధునిక సాంకేతిక సంపత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కిడ్నీల్లో రాళ్లను తొలగించేందుకు అత్యాధునిక థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యారావుపేటలో మిత్ర హాస్పిటల్లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ఆండ్రాలజిస్ట్ డాక్టర్ సతీష్ మ్రివాడ మాట్లాడుతూ.. ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ఆ క్రమంలోనే థులియం ఫైబర్ లేజర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు, పీడియాట్రిక్ అండ్ నియోనేటల్ సర్జన్ డాక్టర్ కె.వి. రవికుమార్, అనస్థిషియాలజిస్ట్ డాక్టర్ పి. విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా నున్న జెడ్పీ హైస్కూల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ (జెడ్పీహెచ్ఎస్) విజయగాథలు, ప్రశంసలు, విజయాలు తెలిపే చైతన్యవంతమైన, బహుళ వర్ణాల బ్రోచర్‌ను ఎన్టీఆర్ జిల్లా పాఠశాల విద్యా అధికారి (డీఎస్ఈవో) యూవీ సుబ్బారావు మంగళవారం ఆవిష్కరించారు. విద్యావేత్తలు, క్రీడలు, పాఠ్యేతర కార్యకలాపాలలో పాఠశాల విశిష్టత, సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి దాని నిబద్ధతను ప్రతిబింభించేలా బ్రోచర్‌ను ముద్రించారు. నున్న హైస్కూల్లో 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచే లక్ష్యంతో చేపట్టిన 'బడి బాటా' కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా బ్రోచర్‌ను రూపొందించారు. విజయవాడ లోని విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) ఆవరణలోని డీఎస్ఈవో కార్యాలయంలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఇఒ యువి సుబ్బారావు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా విద్యార్థులను ఆకట్టుకునేందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చేస్తున్న కృషిని కొనియాడారు, నున్న హైస్కూల్ పలు విభాగాలలో అద్భుతంగా రాణిస్తుండటంపై ఆయ హర్షం వ్యక్తం చేశారు. సుమారు ఏడు ఎకరాల సువిశాల స్థలంలో పాఠశాల "కార్పోరేట్-శైలి" వాతావరణాన్ని కలిగి ఉందని వివరించాడు. పాఠశాలలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా అనేక మంది దాతృత్వవేత్తలు మద్దతు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ నున్న కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక, పాఠ్యేతర కార్యక్రమాల్లో కూడా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విశాలమైన ఏడు ఎకరాల క్యాంపస్‌లో ఉన్న ఈ పాఠశాల విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలను అందిస్తుందన్నారు. పూర్వ విద్యార్థులు డైనింగ్ హాల్, కిచెన్, సైన్స్ ల్యాబ్ ,సైకిల్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా గణనీయంగా సహకరిస్తున్నారన్నారు. అదనంగా, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ బాల బాలికలకు ఆధునిక, పరిశుభ్రమైన అధునాతన మరుగుదొడ్డి సదుపాయాన్ని నిర్మించింది, ఇందులో బాలికలకు ప్రత్యేక విశ్రాంతి గది ఉంది, దీనికి ఆయన ప్రత్యేకంగా దాతలకు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంపొందించే ఉద్దేశంతో జిల్లాలోనే మొట్టమొదటిగా బ్రోచర్‌ను ముద్రించిన నున్న హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు, టీచింగ్ స్టాఫ్, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, పూర్వ విద్యార్థుల సహకార ప్రయత్నాలను సుబ్బారావు ప్రశంసించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జడ్పీహెచ్ఎస్ నున్న ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, క్యాంపస్‌లోని సౌకర్యాలను ప్రత్యక్షంగా చూసేందుకు వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి, ప్రథమ సహాయకుడు సూరపనేని రవిప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ జి కుమార్ పాల్గొన్నారు.

'వికాస్'లో సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్‌పై జాతీయ సదస్సు

177కుపైగా పరిశోధనా పత్రాలను సమర్పించిన ఏపీ, తెలంగాణకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, పారిశ్రామిక నిపుణులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నమీబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు కీలక సాంకేతికతలు ఆవిష్కరణలలో సైంటిఫిక్ అడ్వాన్స్‌మెంట్స్ - 2025 పై రెండు రోజుల జాతీయ సదస్సును మంగళవారం నాడు ప్రారంభించారు. వర్ధమాన ఇంజనీర్లు , పరిశోధకులకు వారి పనిని ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, వాస్తవ ప్రపంచ సవాళ్లకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందించడం సదస్సు యొక్క ప్రాథమిక లక్ష్యం. ఈ సదస్సులో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వివిధ సంస్థల నుండి 117 మంది విద్యార్థులు, పరిశోధనా పండితులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిశోధనా పండితులు, పరిశ్రమ నిపుణులు మొత్తం 177 పరిశోధనా పత్రాలు సమర్పించడం, విభిన్న శాస్త్ర మరియు సాంకేతిక అంశాలను ప్రతిబింబించింది. ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తన ప్రారంభోపన్యాసంలో, బహుళ రంగాలలో ప్రపంచ అభివృద్ధిని నడిపించడంలో సాంకేతికత కీలక పాత్రను ఎత్తిచూపారు. ఆధునిక జీవితంలో సాంకేతికత అంతర్భాగమైందని, కమ్యూనికేషన్, హెల్త్‌కేర్ నుండి రవాణా మరియు మౌలిక సదుపాయాల వరకు ప్రతిదానిపై ప్రభావం చూపుతుందని ఆయన పేర్కొన్నారు. అతను రాకెట్ ఇంజిన్ డిజైన్‌లో అత్యాధునిక ఆవిష్కరణల గురించి అంతర్దృష్టులను పంచుకున్నాడు, ఏరోస్పేస్ పరిశ్రమను పునర్నిర్మించే పురోగతిని నొక్కి చెప్పాడు. విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి సదస్సుల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. "తమ ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేయడానికి ముందు, విద్యార్థులు తమ పరిశోధనలను బహుళ సమావేశాలలో ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఈ బహిర్గతం సాంకేతిక విశ్వాసం మరియు ప్రపంచ దృక్పథాన్ని రెండింటినీ పెంచుతుంది," అన్నారాయన. వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌వివిఎస్ పరమేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్‌సిఎస్ ఎకెటిఐ 2025 విశిష్టమైన జ్ఞాన-భాగస్వామ్య వేదికగా పనిచేస్తుందని, భాగస్వాములు తోటి ఆవిష్కర్తలతో కనెక్ట్ అయ్యేందుకు, భవిష్యత్తులో సాంకేతిక నిపుణులుగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, డైరెక్టర్ నరెడ్ల కీర్తి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ పవన్ సాయి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

రాష్ట్ర పురుషుల ఖో-ఖో జట్టుకు కాంస్య పతకం

విశాలాంధ్ర-గుడివాడ : మార్చి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఢిల్లీలో వినయ్ మార్గ్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఖో-ఖో టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పురుషుల టీం కాంస్య పతకాన్ని సాధించినట్లు ఖో-ఖో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి, అంతర్జాతీయ ఖో-ఖో రిఫరీ మడకా ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా క్రీడాకారుల తరపున స్పెషల్ ఇంక్రిమెంట్ కోసం వినతిపత్రం అందజేయగా మంత్రి రాంప్రసాదరెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మడకా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కె.హనుమంతరావు, సీనయ్య, ధనాల రాజ్‌కుమార్, వీర్ నాయుడు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏఎన్ఆర్ కళాశాల విద్యార్థులు సందర్శన

విశాలాంధ్ర-గుడివాడ : పరిశ్రమలను సందర్శించడం వలన ఎం.బి.ఎ విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ అన్నారు. మంగళవారం మండవల్లి మండలం, పెరికిగూడెంలోని వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్‌కు పారిశ్రామిక సందర్శనకు విద్యార్థులు వెళ్లారు. ఈ సందర్భముగా సీనియర్ మేనేజర్ వేదాంతం శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో ప్రత్యక్ష జ్ఞానం సంపాదించడం వలన విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించు కుంటారన్నారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ సీనియర్ హెచ్.ఆర్. ఎం.బసవ టైల్స్ తయారీ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ లో టైల్స్ లో వివిధ రకాలు తయారు చేయడాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. అంజని వాళ్ళ స్వంత తయారీ బ్రాండ్ అని, ప్యాకేజింగ్, అమ్మకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ అధ్యాపకులు లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం, వి.విజయ కుమారి పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాత అంబేద్కర్...!

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అట్టడుగు వర్గాల వారికి ఆశా జ్యోతి,నవ సమాజం స్థాపన కోసం అనుక్షణం కృషి చేశారని డిఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ కొనియాడారు. రైల్వే డివిజన్ పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో రైల్వే ఆడిటోరియంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు.ముందుగా బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి డీఆర్ఎం, ఏడీఆర్ఎం, ఇతర ఉన్నతాధికారులు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం డిఆర్ఎం మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ మూడు పదాల అయిన చదువు, పోరాటం, సమీకరించు అనే వాటిపై ఎక్కువ మక్కువ చూపించేవారని అన్నారు. ఆయన ఉన్నత చదువులు చదవడం వలనే ప్రత్యేక గుర్తింపు లభించదని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను అనుభవించి చివరకు ప్రపంచంలోనే అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు.గొప్ప సంఘ సంస్కర్తగా పేరుప్రఖ్యాతలు పొందారన్నారు. ప్రపంచంలో కనివిని ఎరగని రాజ్యాంగ వేత్తగా గుర్తింపు పొందారన్నారు. దేశంలో అత్యధిక ఉద్యోగులు ఉన్న విభాగం రైల్వే అని అందులో విధులను నిర్వహించే ఉద్యోగులు కుల, మతాలకు అతీతంగా పని చేయడం సంతోషకరమని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం ఎంతో మందికి ఆదర్శప్రాయం అన్నారు. అటువంటి వ్యక్తిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.జీవితంలో విద్య ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఏడిఆర్ఎం (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఇ.ఈ.ఎడ్విన్ మాట్లాడుతూ బి.ఆర్. అంబేద్కర్ ఒక సంఘ సంస్కర్త, న్యాయవాది బహుజనుల దేవుడు అన్నారు. మరో ఏడిఆర్ఎ శ్రీనివాసరావు కొండా (ఆపరేషన్స్) మాట్లాడుతూ దేశ పౌరులుగా మనం డాక్టర్ బాబాసాహెబ్ సిద్ధాంతాలను పాటిస్తే అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. రోజువారీ పనిలో బాబాసాహెబ్ సూత్రాలను పాటించి చిత్తశుద్ధితో ముందుకు సాగాలని బ్రాంచ్ అధికారులు,సిబ్బందికి సూచించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన,కవితలు,చిత్రలేఖనం,వక్తృత్వం వంటి పోటీలల్లో విజేతలకు డిఆర్ఎం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ ప్రేమ్ కుమార్ లకావత్,ఇతర బ్రాంచి అధికారులు పాల్గొన్నారు.

ఎవరి ప్రయోజనాలు కోసం భూసేకరణ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎవరి ప్రయోజనాలు కోసం మళ్ళీ భూ సేకరణ చేయటానికి పూనుకుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బచ్చలకుర పుష్పరాజు ప్రశ్నించారు.మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు ల్యాండ్ పోలింగ్ పేరుతో రాజధాని ప్రాంతంలో రైతుల నుంచి వేల ఎకరాలను తీసుకొని ఐదేళ్లపాటు తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక హైకోర్టు పేరుతో కాలక్షేపం చేశారన్నారు.బలవంతంగా భూములు తీసుకోవద్దని అనాడు పేద రైతులు వేడుకున్న కనికరించలేదు. మూడు వాణిజ్య పంటలు పండే ప్రాంతంలో రాజధాని కోసం వేల ఎకరాలు తీసుకోవడాన్ని పర్యావరణవేత్తలు తీవ్రంగా వ్యతిరేకించారు.వీటన్నిటిని పెడచెవిన పెట్టి రైతులు ఇచ్చిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ హ్యాపీనెస్ తాత్కాలిక భవనాలంటూ కాలం గడిపారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయకపోగా విస్తరణ అవకాశాల పేరుతో మరో 44,676 ఎకరాలను ల్యాండ్ పూలింగ్, నెగోషియేట్ సెటిల్మెంట్స్,భూసేకరణ చట్టం ద్వారా సమీకరించాలని కూటమి సర్కారు భావిస్తోంది. భవిష్యత్తు అవసరాల పేరుతో మూడు పంటలు పండే సారవంతమైన వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు పావులు కదుపుతోందన్నారు. అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, స్టేడియాలు,ఇన్నర్ రింగ్ రోడ్, అవుటర్ రింగ్ రోడ్, రైల్వే లైన్లు పేరుతో రాజధాని విస్తరణ అంటూ వేలాది ఎకరాలపై కన్నేసింది. అసలు రాజధాని నిర్మాణమే ప్రారంభం కాకపోగా భవిష్యత్తు విస్తారణ పేరుతో మళ్లీ వేల ఎకరాలను రైతుల నుంచి తీసుకునేయత్నాలపై అధికార వర్గాలు విస్తుపోతున్నాయి. ఇప్పటికే రాజధాని ప్రాంతానికి వరద ఉప్పు పొంచి ఉందని, దాని నుంచి అమరావతిని కాపాడేందుకు ప్రాజెక్టులు చేపట్టాలని ప్రపంచ బ్యాంకు, ఏడీబీ షరతు విధించాయి. రాజధాని నిర్మాణ ప్రాంతంలో వరద ముప్పు తగ్గించేందుకు 1,995 ఎకరాల్లో రూ. 2,750 కోట్లతో పనులు చేపట్టాల్సిందిగా ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది. ఈ భూసేకరణ తంతు అంతా కేవలం కార్పొరేట్లకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచి పెట్టాలనే ఉద్దేశం తప్ప మరొకటి కాదని దీనివల్ల ఆ ప్రాంతంలో ఉన్న పేద వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీలతో పాటు అగ్రకులాల్లో ఉన్న పేద రైతులు కూడా నష్టపోయేటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కొడమల ప్రభుదాసు,వై. ఉదయ్ కిరణ్,డి. శామ్యూల్ కుమార్, రత్నం,గుంటూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20 వరుకు జరుగు అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా రెండవ రోజు మంగళవారం నాడు ఫైర్ స్టేషన్ అధికారి టి.శ్రీనివాసరావు, అధ్వర్యంలో కంచికచర్ల, జుజ్జూరు రోడ్డులో బస్ స్టాండ్ లో, జాతీయ రహదారిపై సినిమా హాల్ లో ఆల్పా లో, అగ్ని మాపక గోడ పత్రిక, పాంప్లేటు పంచడమే కాకుండా ప్రజలకు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదలపై అవగాహన కల్పించడం జరిగింది. అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా మహిళలు వంటగది లో జాగ్రత్తల పై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ఆర్ టి సి బస్ స్టాండ్ మరియు సినిమా హాల్, ఆల్పా లలో ఫైర్ కు సంబంధించి న జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తీసుకోవాలి అని తెలియజేశారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కూరగాయల షాపులు,చిల్లర దుకాణా దారులకు, వివిధ షాపులు యాజమానులకు అగ్నిప్రమాదం జరిగితే ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఫైర్ జరిగినప్పుడు ముందుస్తు జాగ్రత్త లు తీసుకున్న వెంటనే ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు, సిబ్బంది కె ప్రవీణ్ కుమార్,కె జయరాం,జి శేఖర్ బాబు, ఎం శ్రీనివాసరావు,ఎం అశోక్, షేక్ తాజుద్దీన్,బి సంజయ్ వర్మ, జి రాజశేఖర్,జివి నరస్పయ్య, షేక్ సుభాని, ఎస్ శ్రీనివాస్,జి జీవన్,తదితరులు పాల్గొన్నారు.